RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 120 | శనివారం 5 సెప్టెంబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00




### కేఆర్ఎంబీ భేటీలో తెలుగు రాష్ట్రాల

## మధ్య నీటి పంపకాలపై కుదరని ఏకాభిప్రాయం

కేఆర్ఎంబీ త్రిసభ్య కమిటీ సమావేశం ఈరోజు (శుక్రవారం) జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించామని తెలంగాణ ఈఎన్సీ రమేశ్ బాబు పేర్కొన్నారు. అయితే, నీటి పంపకాలపై ఏకాభిప్రాయం కుదరలేదని తెలిపారు. సెప్టెంబర్ నాలుగో వారంలో మరోసారి భేటీ కావాలని నిర్ణయించామని వెల్లడించారు. తాగునీటిపై సుదీర్ఘంగా చర్చించామని అన్నారు. ఎల్‌నినో ప్రభావంతో 50:50 వాటా కావాలని కోరామని ఈఎన్సీ రమేశ్ బాబు తెలిపారు.

వివరాలు 2లో..



### ఇండిగో విమానానికి

## త్రుటిలో తప్పిన ప్రమాదం

ముంబై- శ్రీనగర్ ఇండిగో విమానానికి శుక్రవారం త్రుటిలో ప్రమాదం తప్పింది. శ్రీనగర్ విమానాశ్రయంలో ల్యాండయిన ఇండిగో విమానం.. విజువల్ డాకింగ్ గైడెన్స్ సిస్టమ్స్ (వీడీజీఎస్) స్తంభాన్ని ఢీకొట్టింది.



### విశ్వాసానికి ప్రతిబింబం..

## మెలోనికి మోదీ అభినందనలు

ఇటలీ రాజకీయ చరిత్రలో ప్రధాని జార్జియా మెలోని నూతన అధ్యాయాన్ని లిఖించారు. రెండో ప్రపంచ యుద్ధం (శాశీర్-ఖుతీ) తర్వాత ఇటలీలో అత్యంత సుదీర్ఘకాలం పాటు నిరంతరాయంగా పాలించిన ప్రధానమంత్రిగా ఆమె రికార్డు సృష్టించారు. 1,413 రోజుల పాటు నిరంతరంగా పదవిలో కొనసాగడం ద్వారా, గతంలో సిల్వియో బెర్లుస్కోనీ నేతృత్వంలోని ప్రభుత్వం (2001-2005) పేరిట ఉన్న 1,412 రోజుల రికార్డును మెలోని దాటేశారు. ఈ చరిత్రాత్మక విజయం సాధించిన సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనికి సోషల్ మీడియా వేదికగా (శ) ప్రత్యేక అభినందనలు తెలిపారు.

'ఇటలీ యుద్ధానంతర చరిత్రలో అత్యధిక కాలం నిరంతరాయంగా పనిచేసిన ప్రధానమంత్రిగా నిలిచిన నా మిత్రురాలు, ప్రధానమంత్రి మెలోనికి అభినందనలు.

2

### 'బిగ్ అప్డేట్ కమింగ్ సూన్'..

## కొండా సురేఖ పోస్ట్ వైరల్



మంత్రి పదవి నుంచి తొలగించిన తర్వాత ఫేస్‌బుక్ వేదికగా మాజీ మంత్రి కొండా సురేఖ పెట్టిన తాజా పోస్ట్ వైరల్‌గా మారింది. 'బిగ్ అప్డేట్ కమింగ్ సూన్' అంటూ ఆమె పెట్టిన పోస్ట్ ఇప్పుడు చర్చనీయాంశమైంది. తెలంగాణలో కొండా సురేఖ బర్తరఫ్ అంశం సంచలనంగా మారిన విషయం తెలిసిందే. కొండా సురేఖ బర్తరఫ్‌కు కాంగ్రెస్ అధిష్ఠానం ఆమోద ముద్ర వేయగా.. సిఫారసు లేఖను గవర్నర్‌కు సీఎం రేవంత్ రెడ్డి పంపించారు. ఈ మేరకు కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగిస్తూ గవర్నర్ పేరుతో గెటిట్ నోటిఫికేషన్ కూడా విడుదలైంది. బర్తరఫ్ తర్వాత కొండా సురేఖ భవితవ్యంపై ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.

2

## కాంగ్రెస్‌లో ఎక్కడా వర్గ పోరు లేదు: మంత్రి వివేక్ వెంకటస్వామి



కాంగ్రెస్‌లో ఎక్కడా వర్గ పోరు లేదని తెలంగాణ మంత్రి వివేక్ వెంకటస్వామి వ్యాఖ్యానించారు. నేతలు అందరం కాంగ్రెస్ బలోపేతం కోసమే పని చేస్తున్నామని పేర్కొన్నారు. ఈరోజు (శుక్రవారం) మంచిర్యాలలో పర్యటించి, పలు కార్యక్రమాల్లో మంత్రి వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. వేయి రోజుల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి పనులు చేసిందని తెలిపారు.

2



### నేపాల్ టన్నెల్స్‌లో

## రెస్క్యూ ఆపరేషన్స్..

నేపాల్‌లో వరదల కారణంగా టన్నెల్స్‌లో చిక్కుకుపోయిన వారికోసం రెస్క్యూ ఆపరేషన్స్ ముమ్మరంగా కొనసాగుతున్నాయి. తాజాగా, రెస్క్యూ సిబ్బంది త్రిశూలీ త్రీఏ హైడ్రోపవర్ ప్రాజెక్ట్ టన్నెల్ నుంచి ఇద్దరు వ్యక్తులను ప్రాణాలతో బయటకు తీశారు. నేపాల్ ఎలక్ట్రిసిటీ అథారిటీకి చెందిన మెకానిల్ ఫోర్‌మ్యాన్ 30 ఏళ్ల షా, త్రిశూలీ త్రీఏ హైడ్రోపవర్ ప్రాజెక్ట్ సూపర్‌వైజర్ 45 ఏళ్ల అమిర్ మహర్జన్‌లను టన్నెల్స్ నుంచి రక్షించారు. వరదల కారణంగా టన్నెల్స్‌లో బురదలో చిక్కుకుపోయిన ఆ ఇద్దరూ 9 రోజుల తర్వాత ప్రాణాలతో బయటపడ్డంతో అధికారుల్లో ఆశలు మొదలయ్యాయి.

2

## రాష్ట్ర రైతులకు సాగునీళ్లు, కరెంట్ ఇవ్వడం లేదు: జగదీష్ రెడ్డి

హైదరాబాద్:

సిఎం రేవంత్ రెడ్డి వెయ్యి రోజుల పరిపాలనలో మహిళా మంత్రిని బర్తరఫ్ చేశారని బిఆర్ఎస్ మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ ఆందోళనలు చేస్తుందని, బిఆర్ఎస్ నిరసన కార్యక్రమాల్లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. భూములను నిషేధిత జాబితాలో పెట్టి బెదిరిస్తున్నారని విమర్శించారు. ధరణి పేరుతో ఒక్కరు కూడా పైరవీలు చేయలేదని, కానీ ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా పైరవీ కారులు ఉన్నారని తెలియజేశారు.

## రైతుల జీవితాలతో రేవంత్ రెడ్డి

# ఆడుకుంటున్నారు..



ప్రజలే కేంద్ర బిందువుగా కేసీఆర్ పాలన..

భూములే కేంద్ర బిందువుగా రేవంత్‌రెడ్డి పాలన

భూముల చుట్టూ రేవంత్‌రెడ్డి తిరుగుతున్నారు.

ఉన్న భూములను కబ్జా పెడుతోంది.

నోటి కాడి బువ్వ లాక్కోవడమేనా ఇందిరమ్మ రాజ్యం..

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు

రైతుల జీవితాలతో సీఎం రేవంత్‌రెడ్డి ఆడుకుంటున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షల ఎకరాలను నిషేధిత జాబితాలో పెట్టి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని ధ్వజమెత్తారు. ఈరోజు (శుక్రవారం) కొమురం భీం జిల్లాలోని కౌటాల రైతు సదస్సులో మాజీ మంత్రి హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. సిర్పూర్ నియోజకవర్గంలో 42వేల ఎకరాలు నిషేధిత జాబితాలో ఉన్నాయని ప్రస్తావించారు.

2



## సిఎంకు ఎవరినీ బ్లాక్ మెయిల్ చేయాల్సిన అవసరం లేదు: మహేష్ గౌడ్

2

## నేను సీఎం కావాలని అనుకుంటున్నా.. ఆ పదవికి గౌరవం ముఖ్యం: కవిత



తెలంగాణ రాజకీయాల్లో తన రాజకీయ లక్ష్యాలపై కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. తాను సీఎం కావాలని అనుకుంటున్నానని స్పష్టం చేసిన ఆమె.. ముఖ్యమంత్రి పదవి కేవలం అధికార హోదా కాదని, ఆ పదవికి గౌరవం, హుందాతనం ఎంతో ముఖ్యమని అన్నారు.

2

## కూకట్‌పల్లి జేఎన్టీయూలో ఘర్షణ.. అదుపులో 8 మంది విద్యార్థులు: డీసీపీ



2

# కేఆర్ఎంబీ భేటీలో తెలుగు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలపై కుదరని ఏకాభిప్రాయం

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

కేఆర్ఎంబీ త్రిసభ్య కమిటీ సమావేశం ఈరోజు (శుక్రవారం) జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించామని తెలంగాణ ఈఎన్సీ రమేశ్ బాబు పేర్కొన్నారు. అయితే, నీటి పంపకాలపై ఏకాభిప్రాయం కుదరలేదని తెలిపారు. సెప్టెంబర్ నాలుగో వారంలో మరోసారి భేటీ కావాలని నిర్ణయించామని వెల్లడించారు. తాగునీటిపై సుదీర్ఘంగా చర్చించామని అన్నారు. ఎల్‌నినో ప్రభావంతో 50:50 వాటా కావాలని కోరామని ఈఎన్సీ రమేశ్ బాబు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 66:34 వాటా లెక్కన పంపిణీ చేయాలని డిమాండ్ చేసిందని అన్నారు. ఏపీ డిమాండ్‌ను తెలంగాణ వ్యతిరేకించిందని చెప్పుకొచ్చారు. ఇప్పటికే పోతిరెడ్డిపాడు నుంచి ఏపీ నిబంధనలకు విరుద్ధంగా నీళ్లను తీసుకుపోతోందని తెలిపారు. మొత్తం తెలంగాణ 200 టీఎంసీలు - ఏపీ 100 టీఎంసీలను అడిగిందని చెప్పారు. ప్రస్తుతం కేఆర్ఎంబీ పరిధిలో 142 టీఎంసీలు ఉన్నాయని ఈఎన్సీ రమేశ్ బాబు పేర్కొన్నారు.




### ఈ భేటీ అసంతృప్తిగా ముగిసింది: ఏపీ ఈఎన్సీ నరసింహ మూర్తి

కేఆర్ఎంబీ త్రిమెన్ కమిటీ భేటీ అసంతృప్తిగా ముగిసిందని ఏపీ ఈఎన్సీ నరసింహ మూర్తి తెలిపారు. నాగార్జున సాగర్‌లో తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ ఉత్పత్తి కోసం నీళ్లను వాడుతుందని.. వాటిని వెంటనే నిలిపివేయాలని కోరామని అన్నారు. డ్రింకింగ్ వాటర్ వాటా 66:34 శాతం కేటాయింపులు జరపాలని ఏపీ కోరిందని చెప్పారు. 66:34శాతం వాటా ప్రకారం 97 టీఎంసీలు విడదల చేయాలని కోరారు. 66:34 శాతం వాటాకు తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం చెప్పిందని ఏపీ ఈఎన్సీ నరసింహ మూర్తి ప్రస్తావించారు. డ్రింకింగ్ వాటర్ వాటా 104 టీఎంసీలు ఏపీకి కావాలని కోరామని.. తెలంగాణ 200 టీఎంసీలు అడిగిందని తెలిపారు. పోతిరెడ్డిపాడు ఇతర ప్రాజెక్టల నుంచి వాటా మేరకే నీళ్లను వాడుతున్నామని ఏపీ ఈఎన్సీ నరసింహ మూర్తి పేర్కొన్నారు.

## ఇండిగో విమానానికి త్రుటిలో తప్పిన ప్రమాదం

శ్రీనగర్,

ముంబై- శ్రీనగర్ ఇండిగో విమానానికి శుక్రవారం త్రుటిలో ప్రమాదం తప్పింది. శ్రీనగర్ విమానాశ్రయంలో ల్యాండయిన ఇండిగో విమానం.. విజువల్ డాకింగ్ గైడెన్స్ సిస్టమ్స్ (వీడీజీఎస్) స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ విమానాన్ని పార్కింగ్ బేలో నిలుపుతుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ మేరకు ఇండిగో సంస్థ వెల్లడించింది. ఆ సమయంలో విమానంలో ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారని తెలిపింది. వారిలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదని పేర్కొంది.విమానంలోని మ్యానువల్ మెట్లను ఉపయోగించి వారందరినీ కిందికి దింపినట్లు వివరించింది. ఈ ఘటనపై విచారణకు ఆదేశించినట్లు స్పష్టం చేసింది. నివేదిక వచ్చిన తర్వాత ఈ ఘటనకు కారణం తెలుస్తుందని ఇండిగో సంస్థ తెలిపింది. ఈ రోజు ఉదయం నవీ ముంబై నుంచి బయలుదేరిన ఈ విమానం 9.02 గంటలకు శ్రీనగర్ ఎయిర్ పోర్టులో ల్యాండయింది. అయితే ఈ విమానాశ్రయం నుంచి విమానాల రాకపోకల యథావిధిగా కొనసాగుతోన్నాయని అధికారులు తెలిపారు.

## విశ్వాసానికి ప్రతిబింబం.. మెలోనికి మోదీ అభినందనలు

ఢిల్లీ,

ఇటలీ రాజకీయ చరిత్రలో ప్రధాని జార్జియా మెలోని నూతన అధ్యాయాన్ని లిఖించారు. రెండో ప్రపంచ యుద్ధం (ఫ్రాశీర్-ఝుతీ) తర్వాత ఇటలీలో అత్యంత సుదీర్ఘకాలం పాటు నిరంతరాయంగా పాలించిన ప్రధానమంత్రిగా ఆమె రికార్డు సృష్టించారు. 1,413 రోజుల పాటు నిరంతరంగా పదవిలో కొనసాగడం ద్వారా, గతంలో సిల్వియో బెర్లుస్కోనీ నేతృత్వంలోని ప్రభుత్వం (2001-2005) పేరిట ఉన్న 1,412 రోజుల రికార్డును మెలోని దాటేశారు.ఈ చరిత్రాత్మక విజయం సాధించిన సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనికి సోషల్ మీడియా వేదికగా (శ) ప్రత్యేక అభినందనలు తెలిపారు. 'ఇటలీ యుద్ధానంతర చరిత్రలో అత్యధిక కాలం నిరంతరాయంగా పనిచేసిన ప్రధానమంత్రిగా నిలిచిన నా మిత్రురాలు, ప్రధానమంత్రి మెలోనికి అభినందనలు. ఈ మైలురాయి ఆమె నాయకత్వంపై ఇటలీ ప్రజలకు ఉన్న నమ్మకానికి, విశ్వాసానికి ప్రతిబింబం' అని ప్రధాని మోదీ శలో పోస్ట్ చేశారు.దౌత్య, ఆర్థిక సంబంధాలను బలోపేతం చేయడంలో మెలోని వ్యూహాత్మక సహకారాన్ని నొక్కిచెబుతూ ప్రధాని మోదీ.. 'భారత్-ఇటలీ ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఆమె స్నేహం కూడా కీలక పాత్ర పోషించింది. మన ఇరు దేశాల ప్రజల కోసం ఒక సుసంపన్నమైన భవిష్యత్తును నిర్మించడానికి, మన సన్నిహిత సహకారాన్ని కొనసాగించడానికి ఎదురుచూస్తున్నాను'. రాబోయే సంవత్సరాల్లో ఆమె నిరంతర విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నానని మోదీ తన శుభాకాంక్షల సందేశంలో పేర్కొన్నారు.రెండో ప్రపంచ యుద్ధం తర్వాత గత 80 ఏళ్లలో దాదాపు 68 ప్రభుత్వాలు మారిన ఇటలీ రాజకీయాల్లో, ఒక ప్రభుత్వం పూర్తికాలం స్థిరంగా కొనసాగడం అత్యంత అరుదైన విషయం. అటువంటి రాజకీయ వాతావరణంలో అక్టోబర్ 2022లో ఇటలీ తొలి మహిళా ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మెలోని, అత్యంత స్థిరమైన పాలనను అందిస్తూ ఈ మైలురాయిని చేరుకున్నారు.

## నేపాల్ టన్నెల్స్‌లో రెస్క్యూ ఆపరేషన్స్..

### 9 రోజుల తర్వాత ప్రాణాలతో బయటపడ్డ ఇద్దరు సిబ్బంది..

ఇంటర్‌నెట్ డెస్క్:

నేపాల్‌లో వరదల కారణంగా టన్నెల్స్‌లో చిక్కుకుపోయిన వారికోసం రెస్క్యూ ఆపరేషన్స్ ముమ్మరంగా కొనసాగుతున్నాయి. తాజాగా, రెస్క్యూ సిబ్బంది త్రిశూలీ త్రీఏ హైడ్రోపవర్ ప్రాజెక్ట్ టన్నెల్ నుంచి ఇద్దరు వ్యక్తులను ప్రాణాలతో బయటకు తీశారు. నేపాల్ ఎలక్ట్రిసిటీ అథారిటీకి చెందిన మెకానిల్ ఫోర్‌మ్యాన్ 30 ఏళ్ల షా, త్రిశూలీ త్రీఏ హైడ్రోపవర్ ప్రాజెక్ట్ సూపర్‌వైజర్ 45 ఏళ్ల అమిర్ మహర్జన్‌లను టన్నెల్స్ నుంచి రక్షించారు. వరదల కారణంగా టన్నెల్స్‌లో బురదలో చిక్కుకుపోయిన ఆ ఇద్దరూ 9 రోజుల తర్వాత ప్రాణాలతో బయటపడ్డంతో అధికారుల్లో ఆశలు మొదలయ్యాయి.నేపాల్ వ్యాప్తంగా 12 హైడ్రోపవర్ ప్రాజెక్ట్స్‌లో పని చేసే 900 మంది వరదల్లో గల్లంతయ్యారు. దాదాపు 500 మంది టన్నెల్స్‌లో చిక్కుకుపోయినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. త్రిశూలీ త్రీఏ హైడ్రోపవర్ ప్రాజెక్ట్ టన్నెల్ నుంచి ఇద్దరు వ్యక్తులు ప్రాణాలతో బయటపడ్డంతో.. మిగిలిన వారు కూడా క్షేమంగా ఉండే అవకాశం ఉందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.బయటకు వచ్చే సమయానికి ఇద్దరి చేతులు, కాళ్లకు గాయాలు ఉన్నాయని అధికారులు మీడియాకు తెలిపారు. టన్నెల్స్‌లో పాకటం కారణంగా వారికి గాయాలు అయి ఉండొచ్చని అన్నారు. త్రిశూలీ త్రీఏ హైడ్రోపవర్ ప్రాజెక్ట్ సూపర్‌వైజర్ అమిర్ మహర్జన్ సోదరుడు మీడియాతో మాట్లాడుతూ.. 'నాకెంతో సంతోషంగా ఉంది. గాల్లో తేలిపోతున్నట్లుగా ఉంది' అంటూ సంతోషం వ్యక్తం చేశాడు.

## 'బిగ్ అప్డేట్ కమింగ్ సూన్'.. కొండా సురేఖ పోస్ట్ వైరల్

హైదరాబాద్,

మంత్రి పదవి నుంచి తొలగించిన తర్వాత ఫేస్‌బుక్ వేదికగా మాజీ మంత్రి కొండా సురేఖ పెట్టిన తాజా పోస్ట్ వైరల్‌గా మారింది. 'బిగ్ అప్డేట్ కమింగ్ సూన్' అంటూ ఆమె పెట్టిన పోస్ట్ ఇప్పుడు చర్చనీయాంశమైంది. తెలంగాణలో కొండా సురేఖ బర్తరఫ్ అంశం సంచలనంగా మారిన విషయం తెలిసిందే. కొండా సురేఖ బర్తరఫ్‌కు కాంగ్రెస్ అధిష్ఠానం ఆమోద ముద్ర వేయగా.. సిఫారసు లేఖను గవర్నర్‌కు సీఎం రేవంత్ రెడ్డి పంపించారు. ఈ మేరకు కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగిస్తూ గవర్నర్ పేరుతో గెజిట్ నోటిఫికేషన్ కూడా విడుదలైంది. బర్తరఫ్ తర్వాత కొండా సురేఖ భవితవ్యంపై ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో ఫేస్‌బుక్‌లో సురేఖ పెట్టిన ఓ పోస్ట్ వైరల్‌గా మారింది. 'ది వెయిట్ ఈజ్ ఆల్మోస్ట్ ఓవర్. ఏ బిగ్ అప్డేట్ కమింగ్ సూన్. స్టే ట్యూన్ తెలంగాణ' అంటూ ఫేస్‌బుక్‌లో కొండా సురేఖ పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది.మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ అనంతరం నిన్న(గురువారం) మీడియాతో మాట్లాడిన సురేఖ.. కాంగ్రెస్ పార్టీని వీడనని, ఎమ్మెల్యేగా కొనసాగుతానని స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఆమె పెట్టిన పోస్ట్‌తో.. కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతారా? లేదా? అనే సందేహాలను వ్యక్తం చేస్తున్న పరిస్థితి. అంతేకాకుండా పార్టీలో కొనసాగడంపై కొండా కుటుంబం సందిగ్ధంలో ఉన్నట్లు తెలుస్తోంది. నిన్నటి నుంచి కేడర్‌తో కొండా ఫ్యామిలీ సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలో కాంగ్రెస్‌లో కొనసాగడంపై కొండా సురేఖ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేదానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.



## రైతుల జీవితాలతో రేవంత్ రెడ్డి ఆడుకుంటున్నారు..

ప్రజలే కేంద్ర బిందువుగా కేసీఆర్ పాలన..

భూములే కేంద్ర బిందువుగా రేవంత్‌రెడ్డి పాలన

భూముల చుట్టూ రేవంత్‌రెడ్డి తిరుగుతున్నారు.

ఉన్న భూములను కబ్జా పెడుతోంది.

నోటి కాడి బువ్వ లాక్కోవడమేనా ఇందిరమ్మ రాజ్యం..

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు

కొమురం భీం జిల్లా,

రైతుల జీవితాలతో సీఎం రేవంత్‌రెడ్డి ఆడుకుంటున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షల ఎకరాలను నిషేధిత జాబితాలో పెట్టి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని ధ్వజమెత్తారు. ఈరోజు (శుక్రవారం) కొమురం భీం జిల్లాలోని కౌటాల రైతు సదస్సులో మాజీ మంత్రి హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. సిర్పూర్ నియోజకవర్గంలో 42వేల ఎకరాలు నిషేధిత జాబితాలో ఉన్నాయని ప్రస్తావించారు. రేవంత్‌రెడ్డి పేదల ఉసురు పోసుకుంటున్నారని ఆగ్రహించారు. నాడు కేసీఆర్ భూములిస్తే... రేవంత్‌రెడ్డి ఆ భూములు లాక్కుంటున్నారని దుయ్యబట్టారు. నిషేధిత జాబితాలోని రైతన్నలకు ఎలాంటి పథకాలు వర్తించే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

### ప్రజలే కేంద్ర బిందువుగా కేసీఆర్ పాలన..

'ప్రజలే కేంద్ర బిందువుగా కేసీఆర్ పాలన చేశారని.. భూములే కేంద్ర బిందువుగా రేవంత్‌రెడ్డి పాలన కొనసాగుతోంది. లక్షలాది ఎకరాలు, ఇల్లు, ప్లాట్లను నిషేధిత జాబితాలో పెట్టి ఇబ్బంది పెడుతున్నారు. సూర్యుడు చుట్టూ భూమి తిరుగుతుంటే... భూముల చుట్టూ రేవంత్‌రెడ్డి తిరుగుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పట్టాలివ్వాలే కానీ ఉన్న భూములను కబ్జా పెడుతోంది. ఈ ప్రభుత్వమే ప్రజల భూములను కబ్జా పెట్టింది. రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో కూర్చొని కబ్జాదారులను అవమానిస్తున్నారు. ఒక్క ఎకరం కూడా నిషేధిత జాబితాలో పెట్టలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అంటున్నారు. రేవంత్‌రెడ్డి, పొంగులేటి చెబితే కలెక్టర్లు నిషేధిత భూముల జాబితా పంపించారని... అప్పుడెమో పొంగులేటి సారీ అని ఈజీగా చెబుతున్నారు. ప్రజల బాధను ఆయన చూసి మాట్లాడాలి' అని హరీశ్‌రావు హితవు పలికారు.

### ప్రజల నోటి కాడి బువ్వ లాక్కోవడమేనా ఇందిరమ్మ రాజ్యం..

'15లక్షల ఎకరాల భూములను 22ఏ లో పెట్టి సారీ అని చెప్పి తప్పించుకోలేరు. ప్రజల నోటి కాడి బువ్వ లాక్కోవడమేనా ఇందిరమ్మ రాజ్యం. కలెక్టర్లు, అధికారులు, ప్రజలను ఇబ్బంది పెడితే.. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఎవరిని వదిలిపెట్టం. బేషరతుగా నిషేధిత జాబితాలోని భూములను పట్టా భూములుగా మార్చాలి. ప్రజలకు, రైతులకు న్యాయం జరిగే వరకు ఊరుకునేది లేదు. రాష్ట్రంలోని కాంట్రాక్టర్లు కూడా టెండర్ వేయట్లేదు. రేవంత్‌రెడ్డికి 15 శాతం కమీషన్ ఇవ్వాల్సి వస్తోందని కాంట్రాక్టర్లు టెండర్ వేయడం లేదు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క భార్య కూడా 15శాతం కమీషన్ అడుగుతుంది. అందుకే టెండర్ వేయడానికి ఒక్కరూ కూడా ముందుకు రావట్లేదు. వెయ్యి రోజుల పాలనలో ఏ ఒక్క పని కూడా సరిగ్గా చేయలేదు' అని హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్‌లో ఎక్కడా వర్గ పోరు లేదు: మంత్రి వివేక్ వెంకటస్వామి

మంచిర్యాల,

కాంగ్రెస్‌లో ఎక్కడా వర్గ పోరు లేదని తెలంగాణ మంత్రి వివేక్ వెంకటస్వామి వ్యాఖ్యానించారు. నేతలు అందరం కాంగ్రెస్ బలోపేతం కోసమే పని చేస్తున్నామని పేర్కొన్నారు. ఈరోజు (శుక్రవారం) మంచిర్యాలలో పర్యటించి, పలు కార్యక్రమాల్లో మంత్రి వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. వేయి రోజుల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి పనులు చేసిందని తెలిపారు.

### ఆ జీవోను పున:పరిశీలన చేస్తున్నాం..

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేక పోయిన తాము ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. 22ఏ భూముల సమస్య గత బీఆర్ఎస్ ప్రభుత్వ పుణ్యమేనని, ఆ జీవోను పున:పరిశీలన చేస్తున్నామని వెల్లడించారు. రైతులకు ఇబ్బందులు ఎదురైతే పరిష్కరిస్తామని మాటిచ్చారు. బీఆర్ఎస్ పాలనలో ఏం జరిగిందో ప్రజలందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిందని అన్నారు. ఈ ప్రాజెక్ట్ ఎందుకు కుగిందనే విషయంపై హరీశ్‌రావు ప్రజలకు సమాధానం చెప్పాలని మంత్రి వివేక్ వెంకటస్వామి డిమాండ్ చేశారు.

## నేను సీఎం కావాలని అనుకుంటున్నా.. ఆ పదవికి గౌరవం ముఖ్యం: కవిత

హైదరాబాద్,

తెలంగాణ రాజకీయాల్లో తన రాజకీయ లక్ష్యాలపై కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. తాను సీఎం కావాలని అనుకుంటున్నానని స్పష్టం చేసిన ఆమె.. ముఖ్యమంత్రి పదవి కేవలం అధికార హోదా కాదని, ఆ పదవికి గౌరవం, హుందాతనం ఎంతో ముఖ్యమని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలనపై విమర్శలు చేస్తూ.. ఇకపై 'తుగ్లక్ చర్యలు' అని చెప్పాల్సిన అవసరం లేదని, 'రేవంత్‌రెడ్డిలా ఉన్నావ్' అంటే చాలని వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో తన రాజకీయ ప్రత్యర్థులపై కూడా కవిత తీవ్రస్థాయిలో స్పందించారు. దమ్ముంటే హరీశ్‌రావు భార్య తనపై పోటీ చేయాలని సవాల్ విసిరారు. తనపై ఎవరో ఒకరు పోటీ చేయడం తప్పదని, అవసరమని భావిస్తే హరీశ్‌రావు రాజకీయాలను పక్కనపెట్టి తన భార్యను రాజకీయాల్లోకి తీసుకురావచ్చని వ్యాఖ్యానించారుతాను గతంలో హరీశ్‌రావుపై పోటీ చేస్తానని చెప్పిన మాట వాస్తవమేనని కవిత గుర్తుచేశారు. అయితే.. ఇప్పుడు హరీశ్‌రావు భార్య తనపై పోటీచేస్తే స్వాగతిస్తానని స్పష్టం చేశారు. తనపై ఎవరు పోటీ చేసినా ఎదుర్కొనేందుకు సిద్ధమే అన్నారు.

## సిఎంకు ఎవరినీ బ్లాక్ మెయిల్ చేయాల్సిన అవసరం లేదు: మహేష్ గౌడ్

ఢిల్లీ:

కొండా సురేఖ బర్తరఫ్ బాధాకరం అని.. టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. కేబినెట్ విస్తరణ ఇప్పుడు అంశమే కాదని అన్నారు. కొండా సురేఖ ఎపిసోడ్ పై మహేష్ గౌడ్ స్పందిస్తూ..ఆయన మీడియాతో మాట్లాడుతూ..మాట్లాడేందుకు పార్టీలోనే ఎన్నో వేదికలు ఉన్నాయని, క్రమశిక్షణ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని సూచించారు. కూతురు చేసిన వ్యాఖ్యలను కొండా సురేఖ ఎప్పుడో ఖండించి ఉండాల్సిందని, ఖండించకపోవడం వల్లే ఎఐసిసి తీవ్రంగా పరిగణించిందని తెలియజేశారు. భవిష్యత్తులో బిసిలకు పెద్దపీట వేసే ఆలోచన హైకమాండ్ కు ఉందని, నివేదిక ఆధారంగానే హైకమాండ్ యాక్షన్ తీసుకుందని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలలో జరగాల్సిన చర్చలే ఇప్పుడు కీలకమని, సిఎం రేవంత్ రెడ్డికు ఎవరినీ బ్లాక్ మెయిల్ చేయాల్సిన అవసరం లేదని అన్నారు. బహిరంగంగా మాట్లాడటం క్షమించరాని తప్పు అని సూచించారు. పార్టీలో కొండ సురేఖ కొనసాగాలని తాము కోరుకుంటున్నాం మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

## కూకట్‌పల్లి జేఎన్టీయూలో ఘర్షణ.. అదుపులో 8 మంది విద్యార్థులు: డీసీపీ

హైదరాబాద్,

కూకట్‌పల్లి జేఎన్టీయూ హాస్టల్‌లో రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో 8 మంది విద్యార్థులను అదుపులోకి తీసుకున్నామని డీసీపీ రితిరాజ్ వెల్లడించారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నారని తెలిపారు. వారి కోసం గాలిస్తున్నామని చెప్పారు. విద్యార్థుల ఘర్షణపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. శుక్రవారం కూకట్‌పల్లిలో డీసీపీ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. గురువారం జేఎన్టీయూలో విద్యార్థుల మధ్య ఘర్షణ జరిగిందన్నారు.ఈ నేపథ్యంలో డయల్ 100కి ఫోన్ చేస్తే.. పోలీసులు వెళ్లి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారని అన్నారు. మళ్లీ అర్ధరాత్రి 2:30కి రెండు వర్గాల విద్యార్థులు ఘర్షణకు దిగారని వివరించారు. దాంతో ఓ విద్యార్థికి గాయాలయ్యాయని పేర్కొన్నారు. తొలుత ఓ అమ్మాయికి సమస్య వస్తే.. ఆమె తన స్నేహితుడికి ఫిర్యాదు చేసిందని తెలిపారు.ఇద్దరు వ్యక్తులు మాట్లాడుకుంటున్న సమయంలో గొడవ పెరిగి గ్రూప్ తగాదాగా మారిందని డీసీపీ రితిరాజ్ చెప్పారు. ఈ మొత్తం వ్యవహారంపై కాలేజీ ప్రిన్సిపాల్, వార్డెన్‌తో మాట్లాడతామని అన్నారు. అయితే ఓ విద్యార్థి మద్యం మత్తులో ఉన్నాడని గుర్తు చేశారు. అతడు మద్యం బయట తాగి వచ్చాడా?.. లేకుంటే హాస్టల్ లోపల తాగాడా? అనే దానిపై ఆరా తీస్తున్నామని కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ చెప్పారు.

# కూటమిది నరికే సంస్కృతి కాదు... నాటే సంస్కృతి

## భూమాతను కాపాడుకోవడం మనందరి బాధ్యత

### ప్రకృతి, ఆధ్యాత్మికతల అద్భుత సమ్మేళనం "అశ్వత్థ నారాయణ వివాహం"

### అరణ్యారామంలో రావి, వేప మొక్కలు నాటిన నాగబాబు దంపతులు

మంగళగిరి,

ప్రకృతి సంరక్షణలో భారత్ ప్రపంచానికే ఆదర్శంగా నిలవాలని ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్ కొణిదెల నాగబాబు అన్నారు. హరిత ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధనలో భాగంగా ప్రతి ఒక్కరూ పచ్చదనం పెంపునకు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి, వాటి సంరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. శనివారం మంగళగిరిలోని అరణ్యారామం నందవనంలో సాంప్రదాయ రావి, వేప మొక్కల నాటే కార్యక్రమంలో నాగబాబు, సతీమణి పద్మజ కలిసి పాల్గొన్నారు. శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రావి, వేప మొక్కలను నాటారు. ఈ సందర్భంగా నాగబాబు మీడియాతో మాట్లాడుతూ "భూమాత మనకు పరోక్షంగా జన్మనిచ్చిన తల్లి. మనం పుట్టినప్పటి నుంచి చివరి శ్వాస వరకు అవసరమైన ఆహారం, నీరు, గాలి, నివాసం వంటి ఎన్నో వనరులను భూమాత నుంచే పొందుతున్నాం. మన తల్లిదండ్రులు మనకు పెట్టే ప్రతి ఆహారపు ముద్ద కూడా భూమాత ప్రసాదించినదే. అలాంటి భూమాతకు తిరిగి మనం ఏమి చేస్తున్నాం అని ప్రతి ఒక్కరు ఆలోచించాలి. అడవులను నరికి వేయడం, విచక్షణారహితంగా మైనింగ్ చేయడం, ప్రకృతిని కాలుష్యం చేయడం ద్వారా మనమే భూమాతను గాయపరుస్తున్నాం. భూమాతను కాపాడటం మన బాధ్యత మాత్రమే కాదు, మన కర్తవ్యం అన్నారు.

**ప్రకృతి పరిరక్షణకు... అశ్వత్థ నారాయణ వివాహం**

భారతీయ సంప్రదాయంలో ప్రత్యేక ప్రాధాన్యం కలిగిన అశ్వత్థ నారాయణ వివాహం సంప్రదాయం ప్రకృతి, ఆధ్యాత్మికత,



సామరస్యానికి ప్రతీక. రావి, వేప చెట్లను ఒకే గుంతలో నాటే ఈ సంప్రదాయంలో రావి చెట్టును విష్ణుమూర్తికి, వేప చెట్టును లక్ష్మీదేవికి ప్రతీకలుగా భావించడం మన సంస్కృతిలో ప్రకృతికి ఇచ్చిన విశిష్ట స్థానం. రావి, వేప చెట్లు కలిసి పెరగడం ద్వారా పచ్చని పరిసరాల ఏర్పాటుకు, స్వచ్ఛమైన వాతావరణానికి, జీవ వైవిధ్య పరిరక్షణకు ఎంతో దోహదపడుతుంది. ఈ చెట్లు దాదాపు 250 జీవరాశులకు ఆవాసంగా మారి, ప్రకృతి సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయి.

**ఆ ఆలోచనే మమ్మల్ని కలిపింది**

ఏదైనా మంచి పని మొదలుపెట్టే ముందు మొక్క నాటడం నా అలవాటు. ప్రకృతిని ప్రేమించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి కళ్యాణ్ కి, నాకూ ఒకే రకమైన ఆలోచనలు ఉన్నాయి. గత ప్రభుత్వంలోని వారికి చెట్లను నరకడమే తప్ప, నాటాలనే ఆలోచనే వాళ్లకు రాలేదు. ఏ కార్యక్రమం చేసినా అడ్డువచ్చిన చెట్లను నరుక్కుంటూ పోయారు. పర్యావరణాన్ని కాపాడుకోవడం కోసం కెన్యా వంటి దేశాలే అడవులకు, వన్యప్రాణులకు ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నాయి. మరి జ్ఞానానికి పురిటిగడ్డ అయిన మన భారతదేశం, పర్యావరణ పరిరక్షణలో ప్రపంచానికే ఆదర్శంగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**అరణ్యారామం డిజైన్లు పరిశీలించిన నాగబాబు**

రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖల పరిశోధన, శిక్షణ కార్యక్రమాల పర్యవేక్షణ కోసం 24 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 'అరణ్యారామం' భవన డిజైన్లను నాగబాబు పరిశీలించారు. ఈ భవన నిర్మాణాన్ని 10 నెలల్లో పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశామని పీసీసీఎఫ్ చీఫ్ పి.వి. చలపతిరావు నాగబాబు కి వివరించారు. అలాగే తాడేపల్లి పరిధిలోని అటవీ ప్రాంత వివరాలను తెలియజేశారు. ఈ భవన నిర్మాణ ప్రక్రియలో భాగంగా తొలగించాల్సి వచ్చిన 73 చెట్లను వృథాగా నరికేయకుండా, వేరే చోట విజయవంతంగా పునఃప్రతిష్ఠాపన చేశారు. ఈ విధంగా వేరే చోట నాటిన చెట్లను స్వయంగా పరిశీలించి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో సీసీఎఫ్ వైల్డ్ లైఫ్ ఎన్. నాగేశ్వరరావు, సీసీఎఫ్ గుంటూరు వై. శ్రీనివాసరెడ్డి, సీసీఎఫ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఏపీ గ్రీన్ బి.ఎన్.ఎన్. మూర్తి, డిఎఫ్ఓ గుంటూరు హిమశైలజ పాల్గొన్నారు.

## జిల్లాలో "నెట్ జీరో" కింద ప్రభుత్వ విద్యా సంస్థలలో మొక్కలు నాటాలి

ఏలూరు,

పర్యావరణ పరిరక్షణ భాగంగా జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల్లో "నెట్ జీరో" కార్యక్రమం కింద మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమి సమావేశపు హాలులో శనివారం "నెట్ జీరో" కార్యక్రమంలో కింద మొక్కలు నాటే కార్యక్రమంపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ "నెట్ జీరో" కార్యక్రమం కింద జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఒక సమీకృత పర్యావరణ ప్రాంగణాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ఈ కార్యక్రమాన్ని పైలెట్ ప్రాజెక్ట్ గా మొక్కలు నాటేందుకు జిల్లాలోని 51 ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల్లో గుర్తించడం జరిగిందని, 38 వేల 560 మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్ణయించామన్నారు. జిల్లాలో హరిత వృద్ధిని వేగవంతం చేసేందుకు జిల్లాలో మరింత పచ్చని, వాతావరణాన్ని రూపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. జిల్లాలో నిర్దేశించిన ప్రభుత్వ విద్యా సంస్థల ప్రాంగణంలో మొక్కలు నాటేందుకు అవసరమైన గుంతలు ఏర్పాటుచేయడం, మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్దేశించిన సమయంలోగా పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించి "నెట్ జీరో" కార్యక్రమం జిల్లాలో పూర్తిస్థాయిలో అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఐటిడిఏ పీఓ రాములు నాయక్, సాంఘిక సంక్షేమ శాఖ జెడి విశ్వమోహన్ రెడ్డి, డ్వామా పీడీ కె. వి. సుబ్బారావు, డిపిఓ మల్లికార్జునరావు, పంచాయత్ రాజ్ ఎస్ఈ జెడ్. రమేష్, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ పీడీ రామ్మోహన్, డిఈఓ వెంకటలక్ష్మమ్మ, డిఆర్డిఏ పీడీ విజయలక్ష్మి, ప్రభృతులు పాల్గొన్నారు.

## చరిత్రలో బీసీలు మరిచిపోలేనిరోజు

**- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కల్పనపై హర్షం**

**గ్రామీణ ప్రాంతాల్లో 34 శాతం, పట్టణ ప్రాంతాల్లో 33.33 శాతం అమలు**

అమరావతి,

'చరిత్రలో ఈరోజు బీసీలు మరిచిపోలేని రోజు... స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది... గ్రామీణ ప్రాంతాల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు, పట్టణ ప్రాంతాల్లో 33.33 శాతం అమలు కాబోతున్నాయి...' అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత సంతోషం వ్యక్తంచేశారు. స్థానిక స్వపరిపాలనలో వెనుకబడిన వర్గాలకు సాధికారత కల్పించడంపై శాసనసభలో లఘు చర్చ జరిగింది. మంత్రి సవిత ఈ చర్చను ప్రారంభించారు. బీసీలకు అవకాశం ఇవ్వడం, ప్రాతినిధ్యం కల్పించడం రాజకీయ సాధికారిత కల్పించడం తమ విధి అని చెప్పారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు ఈరోజు మంత్రి మండలిలో ఆమోదించామన్నారు. బీసీలకు ఎన్నికల ముందు ఇచ్చిన మరో హామీని నిలబెట్టుకున్నందుకు సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు, మంత్రి నారా లోకేశ్ కు ధన్యవాదాలు తెలియజేశారు స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు జగన్ ప్రభుత్వం కోత పెట్టడం వల్ల 16 వేలకు పైగా పదవులకు బీసీలు దూరమయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. వర్షాకాల అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మంగళవారం శాసనసభలో స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల బిల్లు చర్చ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మాత్యులు ఎస్.సవిత మాట్లాడారు. బీసీల పక్షపాత్రి ప్రభుత్వం తమదని మరోసారి రుజువైందన్నారు. బీసీలకు ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీని నిలబెట్టుకుంటున్నామన్నారు. స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కల్పించాలని నిర్ణయించామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 34 శాతం, పట్టణ ప్రాంతాల్లో 33.33 శాతం మేర రిజర్వేషన్లు అమలు చేయబోతున్నామన్నారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కల్పనపై మంత్రిమండలిలో ఆమోదించా మన్నారు. అసెంబ్లీలో కూడా ఆమోదిస్తున్నా మన్నారు. బీసీల అభ్యున్నతి కోసం ఆనాడు అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలనాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు బీసీలకు మొట్టమొదటిసారిగా 1994లో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేశారన్నారు. ఇప్పుడు మరోసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్ల కల్పనతో బీసీలకు రాజ్యాధికారంలో అవకాశం కలుగుతుందన్నారు. తమను తాము పాలించుకునే అవకాశం కలుగుతుందని, చరిత్రలో నేడు మరిచిపోలేని రోజు అని మంత్రి సవిత ఆనందం వ్యక్తం చేశారు. బీసీలకు మరోసారి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించడానికి సీఎం చంద్రబాబు నిర్ణయించారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించబోతున్నామని చెప్పారు. బీసీలకు రాజకీయ పట్టం కల్పిస్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌కు సవిత ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు రాకతో బీసీలకు మరోసారి మంచిరోజులు వచ్చాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత మొదటి బ్జడెట్‌లో రూ.39 వేల కోట్లు, రెండో బ్జడెట్ లో రూ.47 వేల కోట్లు, మూడో బడ్జెట్‌లో రూ.51 వేల కోట్లు బీసీలకు కేటాయించామని చెప్పారు. అధికారంలోకి రాగానే స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశామని, చట్టసభలలో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రప్రభుత్వ తదుపరి చర్యకు పంపించామని చెప్పారు. నామినేటెడ్ పోస్టుల భర్తీలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## వక్ఫ్ సంస్థల పురోగతిపై చైర్మన్ అబ్దుల్ అజీజ్ సమీక్ష

అమరావతి,

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ శనివారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఇన్‌స్పెక్టర్-ఆడిటర్లు, వక్ఫ్ అధికారులు, సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వక్ఫ్ సంస్థల సందర్శనలు, రికార్డుల నిర్వహణ, పెండింగ్ అంశాలు, కొనసాగుతున్న వివిధ కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లాల వారీగా ఉన్న వక్ఫ్ సంస్థల సంఖ్య, ఇన్‌స్పెక్టర్-ఆడిటర్లు ఇప్పటివరకు సందర్శించిన సంస్థలు, సందర్శనలకు సంబంధించిన ఆధారాలు, ఇంకా సందర్శించాల్సిన సంస్థలు, వాటిని నిర్ణీత గడువులో పూర్తి చేసేందుకు రూపొందించిన కార్యాచరణ ప్రణాళికపై చర్చించారు. అలాగే, వివిధ విభాగాల పనితీరు, సమస్యలు, సవాళ్లు, పెండింగ్ అంశాలపై సంబంధిత విభాగాధిపతులతో చర్చించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలను సూచించారు. వక్ఫ్ ఆస్తుల క్షేత్రస్థాయి సమాచార సేకరణ, రికార్డుల ధృవీకరణ, డిజిటలైజేషన్ కోసం రూపొందించిన "ప్రాజెక్ట్ అమానహ్" పై చైర్మన్ ప్రత్యేకంగా సమీక్షించారు. ప్రతి వక్ఫ్ ఆస్తికి ప్రత్యేక ఐడీ కేటాయించి, ఆస్తి వివరాలు, భౌతిక స్థితి, ఫోటోలు, ఆక్రమణలు, న్యాయపరమైన అంశాలు, రికార్డుల వ్యత్యాసాలు తదితర సమాచారాన్ని ఆధారాలతో సేకరించి, ధృవీకరించిన డిజిటల్ రికార్డుగా రూపొందించడం ఈ ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యం. ప్రాజెక్ట్‌ను అమలు చేయడానికి ముందు 7 రోజుల పైలట్ ప్రాజెక్ట్ నిర్వహించనున్నారు. ఇందులో ఫీల్డ్ డేటా సేకరణ, ఫారమ్ వినియోగం, డేటా నాణ్యత, రిస్క్ గుర్తింపు, యాక్షన్ ట్రాకింగ్, జిల్లా స్థాయి డ్యాష్‌బోర్డ్ వంటి అంశాలను పరీక్షించి, అవసరమైన సవరణలు చేసిన అనంతరం ప్రాజెక్ట్‌ను అమలు చేయనున్నారు. అప్పగించిన పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, క్షేత్రస్థాయి పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని చైర్మన్ సిబ్బందికి సూచించారు. ప్రతి విభాగం సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర వక్ఫ్ బోర్డు సీఈఓ యాఖూబ్ ఖాజీ, డీఈఈ అబ్దుల్ ఖాదర్, ఇన్‌స్పెక్టర్-ఆడిటర్లు, సెక్షన్ హెడ్‌లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## విజయవాడలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన ర్యాలీ

విజయవాడ, : కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ చేపట్టిన 'నశా ముక్త్ భారత్ అభియాన్' (ఎన్ఎమ్ బిఏ),లో భాగంగా రాష్ట్ర రోడ్లు ు భవనాల (ఆర్ అండ్ బి) శాఖ ఆధ్వర్యంలో మంగళవారం విజయవాడలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద ఈ ర్యాలీని ఆర్ అండ్ బి ఇంజనీర్-ఇన్-చీఫ్ వి. రామచంద్ర జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ,రాష్ట్ర వ్యాప్తంగా డ్రగ్స్‌పై ప్రజలను చైతన్యపరచాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

## ఆకాశ్ ఆనంద్ ఇంకా పరిణతి చెందలేదు

**బీఎస్పీ పార్టీ అధినేత్రి మాయావతి**

న్యూఢిల్లీ,

బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ)లో కీలక పరిణామం చోటుచేసుకుంది. పార్టీ అధినేత్రి మాయావతి తన మేనల్లుడు ఆకాశ్ ఆనంద్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. పెద్ద బాధ్యతలు చేపట్టే స్థాయిలో ఆయన ఇంకా పరిణతి సాధించలేదని స్పష్టం చేశారు. దీంతో వచ్చే ఏడాది జరగనున్న ఉత్తర్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ జాతీయ కన్వీనర్‌గా ఆకాశ్ ఆనంద్ పార్టీని నడిపించే అవకాశం లేదనే సంకేతాలు వెలువడ్డాయి. బీఎస్పీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన జాతీయ కమిటీ సమావేశంలో మాయావతి ఈ వ్యాఖ్యలు చేశారు. ఆకాశ్ ఆనంద్ పార్టీలో కొనసాగుతారని, అయితే ప్రస్తుతం ఆయనకు కీలక బాధ్యతలు అప్పగించడం సరికాదని చెప్పారు. పరిస్థితులను ఆయన పరిణతితో ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు. "ఆకాశ్ ఆనంద్ పార్టీలో పనిచేయడానికి నేను అనుమతించాను. అయితే ఈ విషయంలో ఆయన మరింత పరిణతి సాధించాలి. అప్పటివరకు ఆయనకు ముఖ్యమైన పార్టీ బాధ్యతలు అప్పగించడం సముచితం కాదు" అని మాయావతి పేర్కొన్నారు. పార్టీని కాపాడుకోవడంతో పాటు ప్రజలకు మరింత చేరువ కావడంపై దృష్టి పెట్టాలని ఆమె పార్టీ నేతలకు సూచించారు. ప్రత్యర్థులు లంచాలు, బెదిరింపులు, వివక్ష వంటి మార్గాలతో బీఎస్పీని బలహీనపరిచే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. మాయావతి వ్యాఖ్యల తర్వాత ఆకాశ్ ఆనంద్ తన 'ఎక్స్' ప్రొఫైల్‌ను కూడా మార్చారు. గతంలో బీఎస్పీ జాతీయ కన్వీనర్‌గా ఉన్న ఆయన ఇప్పుడు తన ప్రొఫైల్‌లో 'బీఎస్పీ కార్యకర్త'గా పేర్కొన్నారు. దీంతో ఆయన మద్దతుదారుల్లో నిరాశ వ్యక్తమైంది. ఆకాశ్ ఆనంద్‌ను 2025 ఆగస్టులో బీఎస్పీ జాతీయ కన్వీనర్‌గా నియమించారు. దీంతో ఆయన మాయావతి తర్వాత పార్టీలో కీలక నేతగా ఎదుగుతున్నారనే అంచనాలు ఏర్పడ్డాయి. యువతను బీఎస్పీ వైపు తీసుకురావడంతో పాటు యూపీలో పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తారని అప్పట్లో మాయావతి ప్రకటించారు. తాజా పరిణామాలతో ఆ అంచనాలపై అనిశ్చితి నెలకొంది.

## నల్సార్ యూనివర్సిటీ విద్యార్థులకు భారీ ఊరట

న్యూఢిల్లీ,

న్యాయ విద్యార్థులపై క్రమశిక్షణా చర్యలు తీసుకునే చట్టపరమైన అధికారం భారత బార్ కౌన్సిల్ (బీసీఐ)కు లేదని సుప్రీంకోర్టు గురువారం స్పష్టం చేసింది. ఈ మేరకు నల్సార్ యూనివర్సిటీ విద్యార్థులకు భారీ ఊరటనిస్తూ కీలక తీర్పు వెలువరించింది. బీసీఐ అధికార పరిధి కేవలం న్యాయవాదులుగా నమోదైన వారికి మాత్రమే పరిమితమని, విద్యార్థి దశలో ఉన్నవారికి ఇది వర్తించదని ధర్మాసనం తేల్చి చెప్పింది. నల్సార్ యూనివర్సిటీ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌ను ఆహ్వానించడాన్ని వ్యతిరేకిస్తూ కొందరు విద్యార్థులు లేఖ రాశారు. ఈ వ్యవహారంపై తీవ్రంగా స్పందించిన బీసీఐ ఛైర్మన్ మనన్ కుమార్ మిశ్రా, మూడు రోజుల్లోగా నివేదిక సమర్పించాలని నల్సార్ వైస్-ఛాన్సలర్‌ను ఆదేశించారు. అంతటితో ఆగకుండా, నల్సార్ 2026 బ్యాచ్‌కు చెందిన ఏ విద్యార్థినీ న్యాయవాదిగా నమోదు చేసుకోవద్దని దేశంలోని అన్ని రాష్ట్రాల బార్ కౌన్సిళ్లకు సర్క్యులర్ జారీ చేశారు. ఈ నిర్ణయంపై సర్వత్రా విమర్శలు రావడంతో మనన్ కుమార్ మిశ్రా ఆ ఉత్తర్వులను ఉపసంహరించుకున్నారు. అయినప్పటికీ, ఈ అంశాన్ని సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించి విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా బీసీఐ వైఖరిని తీవ్రంగా తప్పుబట్టిన ధర్మాసనం, విద్యార్థులపై చర్యలు తీసుకునే అధికారం బీసీఐకి లేదని స్పష్టం చేసింది. ఈ తీర్పుతో నల్సార్ విద్యార్థులకు పెద్ద ఉపశమనం లభించింది.

## ఇరాన్‌ను అణుశక్తిగా మారకుండా నిరోధిస్తాం

**ఏ దేశమూ ఇరాన్‌కు సహాయం చేయకూడదు**

**ఇరాన్‌కు సాయం చేసే దేశాలపై ఆంక్షలు విధిస్తాం**

**ఇరాన్‌తో వాణిజ్యంపై భారత్‌కు అమెరికా హెచ్చరిక!**

**మోదీ, ఇరాన్ అధ్యక్షుడు భేటీ నేపథ్యంలో వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ,

ఇరాన్‌తో భారత్ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోబోతోందన్న వార్తలను అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కొట్టిపారేశారు. అయితే, అమెరికా ఆంక్షలను తప్పించుకోవడానికి ఇరాన్‌కు ఏ దేశం సహకరించినా, ఆ దేశం కూడా తీవ్రమైన ఆంక్షలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన గట్టిగా హెచ్చరించారు. కిర్గిజ్‌స్థాన్‌లోని బిష్కెక్‌లో జరిగిన 26వ షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌తో భేటీ అయిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. "భారత్, ఇరాన్ మధ్య వాణిజ్య ఒప్పందం ఉందని నేను అనుకోవడం లేదు" అని రూబియో ఓ ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. అయితే, ప్రపంచంలోని చాలా దేశాలు తమ విదేశాంగ విధానాలను స్వతంత్రంగా రూపొందించుకుంటాయని, ఇరాన్‌తో సంప్రదింపులు జరుపుతాయని ఆయన అంగీకరించారు. అవసరమైనప్పుడు ఇరాన్ ప్రభుత్వ ప్రతినిధులతో తాము కూడా చర్చలు జరిపినట్లు ఆయన గుర్తుచేశారు. అదే సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గతంలో చేసిన హెచ్చరికను రూబియో పునరుద్ఘాటించారు. "అమెరికా ఆంక్షలను తప్పించుకోవడానికి ఇరాన్‌కు ఏ దేశం సాయం చేయకూడదు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడానికి, అణ్వాయుధాన్ని నిర్మించడానికి అవసరమైన ఆదాయాన్ని సమకూర్చుకునే మార్గాలను ఇరాన్‌కు కల్పించకూడదు. ఒకవేళ ఏవైనా దేశాలు అలా చేస్తే, వాటిపై కూడా మేము ఆంక్షలు విధించాల్సి వస్తుంది" అని రూబియో హెచ్చరించారు. ట్రంప్ యంత్రాంగం ప్రధాన లక్ష్యం ఇరాన్‌ను అణ్వాయుధ శక్తిగా మారకుండా నిరోధించడమేనని రూబియో స్పష్టం చేశారు. "అధ్యక్షుడిగా ట్రంప్ ఉన్నంత కాలం ఇరాన్‌ను అణ్వస్త్ర దేశంగా మారేందుకు ఎప్పటికీ అనుమతించం" అని ఆయన అన్నారు. ఇరాన్‌పై ఒత్తిడి తెచ్చేందుకు ప్రాథమికంగా ఆర్థిక ఆంక్షలను ఉపయోగిస్తామని, అయితే అవసరమైతే సైనిక చర్యకు కూడా వెనుకాడబోమని ఆయన తెలిపారు. ఇరాన్ తన ఆర్థిక వనరులను దేశ ప్రజల సంక్షేమానికి కాకుండా ఉగ్రవాదం, అణ్వాయుధాల కోసమే ఖర్చు చేస్తోందని రూబియో ఆరోపించారు. గత ఆరు నెలలుగా పశ్చిమాసియాలో అమెరికా, ఇరాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇటీవలి వారాల్లో ఇరు దేశాల మధ్య ఘర్షణలు పెరిగాయి. ఇరాన్ లక్ష్యాలపై రాత్రికి రాత్రే భారీ దాడులు చేశామని, అవసరమైతే మరోసారి దాడికి సిద్ధంగా ఉన్నామని అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. మరోవైపు, ఇరాన్ కూడా వెనక్కి తగ్గడం లేదు. తమ దేశం యుద్ధరంగంలో, దౌత్యపరంగా, ఆర్థిక దిగ్బంధనాన్ని ఎదుర్కోవడంలో కొత్త వ్యూహాన్ని అవలంబించిందని ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటరీ మొహసెన్ రెజాయి హెచ్చరించారు. తమ కొత్త వ్యూహం అమెరికా పునాదులను కదిలిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు.

## కొండూరు కిడ్నీ బాధితుల జీవితాల్లో కొత్త ఆశలు నింపిన పవన్

మంగళగిరి, మూత్రపిండాల వ్యాధి (క్రానిక్ కిడ్నీ డిసీజ్) బారినపడిన ప్రజలతో మరో ఉద్దానాన్ని తలపించే ప్రాంతం ఎన్టీఆర్ జిల్లా, ఎ.కొండూరు మండలం. ఈ మండల పరిధిలో మొత్తం 21 గ్రామ పంచాయతీలు, 38 ఆవాసాలు ఉండగా, దాదాపు అన్ని గ్రామాలు దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధి ప్రభావిత ప్రాంతాలుగా ఉన్నాయి. అందులో గిరిజనులు మాత్రమే నివసించే 15 తండాలున్నాయి. తాగేందుకు గుక్కెడు నీరు దొరక్క, ప్రమాదమని తెలిసినా కలుషిత జలాలతో గొంతు తడుపుకునే పరిస్థితి నెలకొంది. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు ఈ సమస్య పవన్ కళ్యాణ్ దృష్టికి వచ్చింది. ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ఎ.కొండూరుకు రక్షిత తాగునీటి సౌకర్యం కల్పించడం ద్వారా ఆ ప్రాంత ప్రజలను కిడ్నీ వ్యాధి బారి నుంచి కాపాడాలని సంకల్పించారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణ నేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక ముద్ర



తెలంగాణ రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న మహిళా నేత కొండా సురేఖ రాజకీయ ప్రస్థానంలో మరో కీలక అధ్యాయం మొదలైంది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ మంత్రివర్గం నుంచి ఆమెను తొలగించే నిర్ణయం వెలువడటంతో కాంగ్రెస్ అంతర్గత రాజకీయాల్లో కలకలం రేగింది. గత కొద్ది రోజులుగా కొనసాగుతున్న క్రమశిక్షణా వివాదానికి ఇది ముగింపు పలికినప్పటికీ.. తనను వివరణ కోరకుండా ఎలా బర్తరఫ్ చేస్తారు?, తన కుమార్తె చేసిన వ్యాఖ్యలకు తనను ఎలా బాధ్యురాలిని చేస్తారు? అంటూ కొండా సురేఖ ప్రశ్నించడంతో వివాదం మరో మలుపు తిరిగింది. తన బర్తరఫ్ చెల్లదని, తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని, తనకు వివరణ ఇచ్చే అవకాశం కూడా ఇవ్వలేదని సురేఖ పేర్కొన్నారు. మంత్రిగా ఉన్న సమయంలో చెప్పుకోలేని ఎన్నో విషయాలు ఉన్నాయని, మంత్రిగా చేసిన ప్రమాణానికి కట్టుబడి వాటిని బయటపెట్టలేదని ఆమె చేసిన వ్యాఖ్యలు కూడా రాజకీయంగా ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఈ తాజా పరిణామాన్ని కేవలం ఒక మంత్రి పదవి కోల్పోవడంగా మాత్రమే చూడలేం. దాదాపు మూడు దశాబ్దాలుగా సాగుతున్న కొండా సురేఖ రాజకీయ ప్రయాణంలో పార్టీలు మారినా, పదవులు మారినా, రాజకీయ ప్రత్యర్థులు మారినా.. పోరాట స్వరం మాత్రం మారలేదన్నది ఆమె రాజకీయ జీవితాన్ని పరిశీలిస్తే స్పష్టమవుతుంది. వరంగల్ జిల్లాకు చెందిన కొండా సురేఖ, తన భర్త కొండా మురళీతో కలిసి రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. 1995 లో కాంగ్రెస్ పార్టీ తరఫున గీసుగొండ మండల ఎంపిటిసి గా గెలిచి, ఎంపిపిగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. 1999లో తొలిసారిగా శాయంపేట నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2000లో ఏఐసిసి కో-ఆప్షన్ సభ్యురాలిగా ఎంపికయ్యారు. 2004 అదే స్థానం నుంచి రెండోసారి భారీ మెజారిటీతో విజయం సాధించి, పార్టీలో బలమైన మహిళా నేతగా ఎదిగారు. కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ కోశాధికారిగా, పలు అసెంబ్లీ కమిటీల్లో సభ్యురాలిగా కూడా పనిచేశారు. కొండా సురేఖ రాజకీయ జీవితంలో అత్యంత కీలకమైన మలుపుల్లో ఒకటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వ హయాం. 2009లో పరకాల నుంచి ఎంఎల్ఏగా గెలిచిన ఆమెకు వైఎస్ఆర్ మంత్రివర్గంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ బాధ్యతలు దక్కాయి. అయితే వైఎస్ఆర్ ఆకస్మిక మరణం తర్వాత రాష్ట్ర కాంగ్రెస్‌లో నాయకత్వ పోరు మొదలైన సమయంలో ఆమె రాజకీయ వైఖరి మరోసారి చర్చనీయాంశమైంది. వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి బహిరంగంగా మద్దతు పలికిన సురేఖ.. అప్పటి ముఖ్యమంత్రి కె. రోశయ్య ప్రభుత్వంలో మంత్రి పదవికి రాజీనామా చేశారు. 2009 అక్టోబర్‌లో ఆమె చేసిన రాజీనామా అప్పట్లో కాంగ్రెస్‌లో తీవ్ర రాజకీయ ప్రకంపనలు సృష్టించింది. వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రిగా చేయాలనే ప్రజల ఆకాంక్షకు తన రాజీనామా ఒక రాజకీయ సందేశమని ఆమె అప్పట్లో పేర్కొన్నట్లు వార్తా కథనాలు వెల్లడించాయి. అక్కడి నుంచే పార్టీ నిర్ణయం కంటే తన రాజకీయ నమ్మకానికి ప్రాధాన్యత ఇచ్చే నేత అనే ఇమేజ్ సురేఖకు మరింత బలపడింది. వైఎస్ జగన్‌తో సాన్నిహిత్యం నేపథ్యంలో కాంగ్రెస్‌కు దూరమైన కొండా సురేఖ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారు. అయితే తెలంగాణ రాజకీయ పరిస్థితులు వేగంగా మారుతున్న సమయంలో ఆమె రాజకీయ ప్రయాణం మరో మలుపు తిరిగింది. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం ఉధృతంగా ఉన్న సమయంలో సురేఖ తెలంగాణ ప్రాంత రాజకీయాలపై దృష్టి సారించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సమితి (టిఆర్ఎస్)లో చేరారు. మరిన్ని కనుగొనండి ఎడిటోరియల్ వ్యాసాలు ఈ-పేపర్ సేవ స్థానిక వార్తలు ఘాశ్రీంశీ =ఖుం - నిర్లక్ష్యమే వరద ప్రళయాలకు సాక్ష్యం 2014లో టిఆర్ఎస్ అభ్యర్థిగా వరంగల్ తూర్పు నుంచి పోటీ చేసి ఘన విజయం సాధించారు. ఆమెకు 88,641 ఓట్లు, సుమారు 59.82 శాతం ఓట్ల వాటా లభించింది. ప్రత్యర్థిపై 55 వేలకుపైగా ఓట్ల మెజారిటీ సాధించడం ఆమె రాజకీయ బలానికి నిదర్శనంగా నిలిచింది. టిఆర్ఎస్‌లో ఉన్న కాలంలో కూడా ఆమె రాజకీయ స్వభావం పెద్దగా మారలేదు. పార్టీలోనే ఉన్నప్పటికీ పలు సందర్భాల్లో తన అభిప్రాయాలను బహిరంగంగా వెల్లడిస్తూ వచ్చారు. ఆమె దంపతుల రాజకీయ వైఖరిపై పార్టీలో అప్పట్లో చర్చలు కూడా జరిగాయి. కెసిఆర్‌పైన కూడా విమర్శలకు దిగారు. 2018 ఎన్నికల ముందు టిఆర్ఎస్‌తో విభేదాలు తలెత్తడంతో కొండా సురేఖ, ఆమె భర్త కొండా మురళి కాంగ్రెస్‌లోకి తిరిగి వచ్చారు. అయితే అప్పటికే రాజకీయ సమీకరణాలు మారిపోయాయి. 2018 ఎన్నికల్లో వరంగల్ తూర్పు స్థానానికి బదులుగా పరకాల నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. బిఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి చేతిలో 46,519 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ఓటమి ఎదురైనా సురేఖ రాజకీయ ప్రస్థానం అక్కడితో ఆగలేదు. 2023 అసెంబ్లీ ఎన్నికలు ఆమెకు మరోసారి అవకాశం ఇచ్చాయి. వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి 67,757 ఓట్లతో విజయం సాధించారు. బిజెపి అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ కుమార్ రావుపై 15,652 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ విజయంతో సురేఖ మళ్లీ అసెంబ్లీలోకి అడుగుపెట్టడమే కాకుండా.. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో మరోసారి మంత్రి పదవిని దక్కించుకున్నారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కాంగ్రెస్ ప్రభుత్వంలో కొండా సురేఖకు కీలక బాధ్యతలు దక్కాయి.


# ఆరోగ్య బీమా సంస్థలపై పాలసీదారుల ఆగ్రహం

**న్యూఢిల్లీ :**

అనారోగ్యం పాలయినప్పుడు అత్యవసర సమయంలో వైద్య బీమా ఉంటే ఎంతో ధీమాగా ఉంటుందని పాలసీలు కొనుగోలు చేసిన వారికి అంతిమంగా నిరాశనే ఎదురవుతోంది. హాస్పిటల్‌లో చేరిన తర్వాత అడ్డగోలు షరతులు పెట్టి.. బీమా వర్తింపునకు సంబంధిత సంస్థలు మోకాలడ్డు వేస్తోన్నాయని రిపోర్టులు వస్తోన్నాయి. వైద్య బీమా కంపెనీలపై ఫిర్యాదులు దాదాపు రెట్టింపు కావడమే ఇందుకు నిదర్శనం. ఈ ఏడాది జూన్‌తో ముగిసిన రెండవ త్రైమాసికంలో బీమా ఉత్పత్తులపై ఫిర్యాదులు 45 శాతం పెరిగాయని.. ఇందులో ఎక్కువగా ఆరోగ్య బీమా పాలసీలపైనే ఉన్నాయని 'ఇన్సూరెన్స్ సమాధాన్' తన 2025 రిపోర్ట్‌లో వెల్లడించింది. బీమా రంగంలోని తీరుతెన్నులను విశ్లేషిస్తూ ఆ సంస్థ ఓ నివేదికను విడుదల చేసింది. ఆ వివరాలు.. ఫిర్యాదులు దాఖలు చేయడంలో 31 నుండి 40 సంవత్సరాల వయస్సు గల పాలసీదారులు అత్యంత చురుకుగా ఉన్నారు. దేశంలోఉత్తరప్రదేశ్‌లో అత్యధికంగా 16 శాతం ఫిర్యాదులు చోటు చేసుకున్నాయి. పాలసీదారులకు తప్పుగా విక్రయించడం, క్లెయిమ్ వివాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. ఈ ఏడాది మార్చితో ముగిసిన మొదటి త్రైమాసికంలో 684 ఫిర్యాదులు నమోదు కాగా, రెండవ త్రైమాసికంలో 974 ఫిర్యాదులు నమోదయ్యాయి. ఇది 45 శాతం పెరుగుదల. వివాదాస్పద క్లెయిమ్‌ల విలువ రూ.83.5 కోట్ల నుండి రూ.119.5 కోట్లకు పెరిగింది. ఇది 43 శాతం కంటే ఎక్కువ పెరగడం ఆందోళనకరం.

## తప్పుగా విక్రయించడం..

తప్పు దారి పట్టించే బీమా ఉత్పత్తుల విక్రయాలపై ఫిర్యాదులు 11.2 శాతం పెరిగాయి. ఇందులో ఆరోగ్య బీమా ఫిర్యాదులు 68 శాతం పెరగ్గా.. జీవన బీమాపై 25.5 శాతం, సాధారణ బీమాపై 6.9 శాతం చొప్పున ఫిర్యాదులు పెరిగాయి. ఎండోమెంట్ పాలసీలు అత్యంత తప్పుగా విక్రయించిన వాటిలో ఎక్కువగా ఉన్నాయి. ఇవి పాలసీదారులను జరిమానాలు, తక్కువ రాబడి, మూలధన క్షీణతకు గురిచేస్తున్నాయని పాలసీదారులు ఫిర్యాదు చేశారు. పాలసీదారులు, ముఖ్యంగా యువ తరాలు, తమ హక్కుల కోసం నిలబడుతున్నారని ఇన్సూరెన్స్ సమాధాన్ సహవ్యవస్థాపకురాలు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శిల్పా అరోరా తెలిపారు. ఏజెంట్లపై అధిక కమిషన్లు, విక్రయ ఒత్తిడి కారణంగా తప్పుదారి పట్టించే విక్రయ ఫిర్యాదులు పెరుగుతున్నాయన్నారు.



# సెల్ఫ్ డ్రైవింగ్ ఆటో

## స్వయంగతి పేరిట ప్రవేశపెట్టిన ఒమెగా సీకి మొబిలిటీ

**న్యూఢిల్లీ :**

సెల్ఫ్ డ్రైవింగ్‌తో ఎలక్ట్రిక్ ఆటో వచ్చేసింది. దీనిని డ్రైవ్ చేయడానికి ఇక డ్రైవర్లు అవసరం లేదు. ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ తయారీ సంస్థ ఒమెగా సీకి మొబిలిటీ దేశంలో తొలి సెల్ఫ్-డ్రైవింగ్ ఆటోను పరిచయం చేసింది. 'స్వయంగతి' పేరిట ఈ ఆటోను లాంఛనంగా ప్రవేశపెట్టింది. ఈ కొత్త మోడల్ ప్యాసింజర్ వెర్షన్ ధర రూ.4 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభం కాగా.. కార్గో వెర్షన్ రూ.4.15 లక్షలకు (ఎక్స్ షోరూమ్) లభించనుంది. ముందస్తు బుకింగ్స్ ప్రారంభమయ్యాయని, డెలివరీలు త్వరలో మొదలవుతాయని కంపెనీ ప్రకటించింది. స్వయంగతి ఆటో.. 10.3 కెడబ్ల్యుహెచ్ బ్యాటరీతో వస్తుంది. ఫుల్ ఛార్జ్ చేస్తే గరిష్టంగా 120 కిలోమీటర్ల వరకు ప్రయాణించొచ్చు. అయితే ఈ వాహనానికి అవసరమైన ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై కంపెనీ ఇంకా వివరాలు వెల్లడించలేదు.

ఇందులో కంపెనీ ఇవి ప్లాట్‌ఫాంతో పాటు ఎఐ ఆధారిత అటానమీ సిస్టమ్ ఉంది. లైడార్ టెక్నాలజీ, జిపిఎస్, 6 కిలోమీటర్ల దూరం వరకు అడ్డంకులను గుర్తించే సెన్సర్లు, మల్టీ సెన్సర్ నావిగేషన్, రిమోట్ సేఫ్టీ ఫీచర్లు ఉన్నాయి. డ్రైవర్ లేకుండానే ముందుగానే మ్యాప్ చేసిన మార్గంలో ప్రయాణించగలదు. మొదటి దశ పరీక్షలు విజయవంతం కాగా.. రెండో దశ పరీక్షలు త్వరలో నిర్వహిస్తామని సంస్థ చెప్పింది. ఇందులో భాగంగా వివిధ ప్రాంతాల్లో నియంత్రిత కమర్షియల్ ఆపరేషన్లు ప్రారంభం కానున్నాయి. విమానాశ్రయాలు, టెక్ పార్కులు, గేటెడ్ కమ్యూనిటీలు, పారిశ్రామిక ప్రాంతాలు, స్మార్ట్ సిటీల్లో స్వయంగతి ఆటోలను ప్రవేశపెట్టే యోచనలో కంపెనీ ఉంది. రాబోయే రెండేళ్లలో 1,500 సెల్ఫ్ డ్రైవింగ్ త్రీ-వీలర్లను ఉత్పత్తి చేయాలని ఒమెగా సీకి ప్రణాళికలు వేసింది. భారత రవాణా రంగంలో స్వయంగతి ఆవిష్కరణ కీలకమైందని కంపెనీ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ ఉదరు నారాంగ్ తెలిపారు. 'ఎఐ, లైడార్, ఆటానమస్ నావిగేషన్ వంటి అత్యాధునిక టెక్నాలజీని భారత్‌లోనే అభివృద్ధి చేసి, అందరికీ అందుబాటులో ఉండే ధరలో తీసుకొచ్చాం' అని తెలిపారు.




RNI.No. TELTEL/2010/32434
అన్వేషణ నేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# భారత్ వృద్ధిరేటు అంచనాలు తగ్గింపు

**న్యూఢిల్లీ :**

భారత్ వృద్ధిరేటు అంచనాలను ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఎడిఒ) తగ్గించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత్ వృద్ధిరేటు 6.5 శాతంగా ఉండొచ్చని ఆసియాన్ డెవలప్‌మెంట్ ఔట్‌లుక్ నివేదిక వెల్లడించింది. ఈ యేడాది ప్రథమార్థంలో 7.8 శాతం వృద్ధిరేటు నమోదు చేసినా.. ద్వితీయార్థంలో అదికాస్త తగ్గే అవకాశం ఉందని అంచనా వేసింది.మెరుగైన వినియోగం, ప్రభుత్వ వ్యయం కారణంగా 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో జిడిపి వృద్ధిరేటు 7.8 శాతంగా నమోదైంది. అయితే అమెరికా ప్రభుత్వం విధించిన సుంకాల ప్రభావం ఎగుమతులపైనా పడుతుందని, అందువల్లే ఈ ఆర్థిక సంవత్సరం రెండోభాగంతో పాటు వచ్చే ఏడాదిలోనూ వృద్ధి రేటు తగ్గనుంది. అయితే స్థిరమైన దేశీయ డిమాండ్, సేవారంగ ఎగుమతులు సుంకాల ప్రభావాన్ని కాస్త తగ్గించొచ్చని నివేదికలో పేర్కొంది. ఇతర దేశాలకు ఎగుమతులు పెరగడం, జిడిపిలో వాటి వాటా తక్కువగా ఉండటం కలిసొస్తుందని తెలిపింది. ఇక, బడ్జెట్ అంచనాల ప్రకారం ద్రవ్యలోటు 4.4 శాతం. అయితే అప్పుడు జిఎస్‌టి కోతలను అందులో ఎక్కడా ప్రస్తావించలేదు. ఈ కోతలతో పన్ను ఆదాయం కొంతమేర తగ్గి, ద్రవ్యలోటు పెరిగేందుకు కారణమవుతుందని ఈ నివేదిక అంచనా వేసింది.



# పదేళ్ల బిఆర్ఎస్ పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమా...ఎమ్మెల్సీ శంకర్ నాయక్ సవాల్

## అబద్ధపు మాటలు మానేసి ఇకనైనా నోరు అదుపులో పెట్టుకోండి

## ఎమ్మెల్యే బిఎల్ఆర్ ను విమర్శించే స్థాయి లేదు గాదరి కిషోర్ ఖబడ్దార్

**అన్వేషణనేత్రం మిర్యాలగూడ :**

బిఆర్ఎస్ నేతల అబద్ధపు మాటలకు కౌంటర్ ఇచ్చిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్.ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మిర్యాలగూడ నివాసం వద్ద పత్రిక విలేకరుల సమావేశంలో శంకర్ నాయక్ మాట్లాడుతూ గురువారం మిర్యాలగూడ బి.ఆర్.ఎస్ ధర్నాలో కేటీఆర్ కు మతిభ్రమించి నాలుగు డిక్లరేషన్ల గురించి మాట్లాడుతున్నాడు నీళ్లు నిధులు నియామకాలు అనే పాలసీని తీసుకొచ్చినది కేసీఆర్.. పదేళ్ల పాలనలో పాలసీలను కెసిఆర్ కుటుంబం జాడ లేకుండా చేశారు. ప్రజలకు రాహుల్ గాంధీ ఇచ్చినటువంటి డిక్లరేషన్లను రేవంత్ రెడ్డి ప్రభుత్వం తూచా తప్పకుండా అమలు చేస్తుంది. నల్గొండ జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను లిఖితపూర్వకంగా రుజువు చేస్తాము.. అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదని అనుమానం ఉంటే మీలో ఎవరైనా సరే బహిరంగ చర్చకు సిద్ధమా.... ఓపెన్ ఛాలెంజ్.మిర్యాలగూడ నియోజకవర్గంలో 25703 మంది సుమారు 197 కోట్లు రూ..లబ్ధి జరిగింది.2005 కోట్ల రూ.. నల్గొండ జిల్లాకు కాంగ్రెస్ ప్రభుత్వంలో లబ్ధి జరిగింది. ఖరీఫ్,రబీ పంటలకు బోనస్ ఇవ్వలేదని 2025 -26 సంవత్సరానికి ఖరీఫ్ 74 కోట్ల బోనస్, రబీ లో సుమారు 33 వేల మంది రైతులకు 10 కోట్ల రూపాయలు బోనస్ అందించాము. కేటీఆర్ చెప్పిన అబద్ధాల మాటలకు మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుంది.. మూడున్నర సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గ్రామా గ్రామాలలో తండాలలో ప్రతి కుటుంబానికి అభివృద్ధి పథకాలతో ఇందిరమ్మ ఇండ్లతో పేదరికం నిర్మూలించాలనే దిశగా అడుగులు వేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్.. ఎలినో ప్రభావాన్ని ఎదుర్కోవాలని ముందస్తుగానే రైతులకు హెచ్చరించడం జరిగింది. పంట మార్పిడిలు వేసుకోవాలని అవగాహన సదస్సు నిర్వహించాము.నీళ్లు ఇస్తాము వరి నార్లు వేసుకోండి అని లేనిపోని అబద్ధాల మాటలు రైతులకు మా కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పలేదు.. కొంతమంది రైతులు వరి పంటలను వేశారు.కేటీఆర్,కేసీఆర్ తాటాకు చప్పులకు భయపడే పార్టీ కాదు కాంగ్రెస్..రైతులను కాపాడాలనే ఉద్దేశంతో సుమారు 9 వేల కుసెక్కుల నీరు రైతులకు అందిస్తున్నాము..ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆధ్వర్యంలో అతి తక్కువ సమయంలో నియోజకవర్గాన్ని 90 శాతం అభివృద్ధి చేశాం..బిఆర్ఎస్ పదేళ్ల హాయంలో ఒక ప్రాజెక్టుగా ధర్నాకు వచ్చి అబద్దం మాటలు మాట్లాడడం కాదు.. గ్రామాలకు, తండాలకు వెళ్లి చూడండి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిర్మించినటువంటి ఇందిరమ్మ ఇండ్లు,అభివృద్ధి కనిపిస్తుంది. బిఆర్ఎస్ నాయకులు అధికార మదం తో తహతహలాడుతున్నారు అధికారం వచ్చేది లేదు ఎప్పటికీ మీరు మాజీ లాగే ఉండాలి..ఎస్ఎల్బిసి శంకుస్థాపన చేసి నీళ్ళు తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే..బిఆర్ఎస్ హయాంలో పవర్ ప్లాంట్ కట్టి అవినీతిమయం చేశారు.. కంకర సిమెంట్ కూడా వదల్లేదు.గాదరి కిషోర్ మిర్యాలగూడ




పూర్తి చేయలేని మీరు మిర్యాలగూడలో కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడుతుంటే సిగ్గుచేటుగా ఉంది కేటీఆర్. దోచుకోవడం దాచుకోవడం కెసిఆర్ కుటుంబం తర్వాతనే ఎవరైనా... కేసీఆర్ కుటుంబానికి ఎన్ని పామాజులు ఉన్నాయి ఎన్ని ఆస్తులు ఉన్నాయి మీ అవినీతి చిట్టా మొత్తం మా దగ్గర ఉన్నది.. కేటీఆర్ లాగా అబద్ధాలు చెప్పాల్సిన అవసరం కాంగ్రెస్ నాయకులకు లేదు..బిఆర్ఎస్ నాయకుల అవినీతిని చిట్టా మొత్తం కేసీఆర్ కూతురు కవిత వివరిస్తుంది ప్రజలందరూ గమనిస్తున్నారు.6 గ్యారెంటీలను అమలు చేసిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకం,ఉచిత కరెంటు,అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

...బిఆర్ఎస్ హయంలో దొడ్డు బియ్యం దొడ్డు దారిన పోయినాయి.. మా ప్రభుత్వంలో ప్రతి పేద కుటుంబానికి సన్న బియ్యం అందిస్తున్నాము. కేటీఆర్, టిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే నువ్వు విమర్శించే స్థాయి నీకు లేదు దొంగ నోట్లలో ఇరుక్కున్న మీరు...ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా నాయకుడు నిరంతరం ప్రజల కోసం పనిచేసే మా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గూర్చి మాట్లాడడం చాలా విడ్డూరంగా ఉంది.బడుగు బలహీన వర్గాల కోసం పనిచేసే పార్టీ కాంగ్రెస్ హయాంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అనేక పథకాలను తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం.. కెసిఆర్ ఐదు ఎకరాల భూమి ఇస్తానని ఏ ఒక్కరికైనా ఇచ్చాడా... బిఆర్ఎస్ హయంలో గ్రామ సభలు నిర్వహించారా... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను నిరంతరం ఎప్పటికప్పటికీ అప్డేట్ చేసేందుకు గ్రామ సభలు ప్రజావాణి కార్యక్రమాలు నిర్వహిస్తుంది. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్,కాస్మటిక్ చార్జీలు పెంచాము. అబద్ధాల మాటలు మాట్లాడొద్దని బిఆర్ఎస్ నాయకులకు ఎమ్మెల్సీ శంకర్ నాయక్ హెచ్చరించారు. కార్యక్రమంలో నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# నైపుణ్యతలో అశోక్ లేలాండ్ వాహనాలకు ప్రత్యేక గుర్తింపు

## మిర్యాలగూడ పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, నవీన్ యాదవ్

**అన్వేషణనేత్రం మిర్యాలగూడ :**






మిర్యాలగూడ పట్టణంలో తేజ ఆటో టెక్ -- అశోక్ లేలాండ్ కమర్షియల్ వెహికల్ సర్వీస్ సెంటర్ ఘనంగా ప్రారంభమైంది. స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ జ్యోతి ప్రజ్వలన చేసి సర్వీస్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అశోక్ లేలాండ్ ప్రతినిధులు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా కమర్షియల్ వాహన రంగంలో విశ్వసనీయత, మన్నిక, అత్యుత్తమ పనితీరుతో అశోక్ లేలాండ్ వాహనాలు ప్రత్యేక గుర్తింపు పొందాయని తెలిపారు. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఆధునిక సాంకేతికతతో రూపొందించిన వాహనాలతో మార్కెట్లో అశోక్ లేలాండ్ తన ప్రత్యేక స్థానాన్ని కొనసాగిస్తోందన్నారు.కొత్తగా ప్రారంభమైన తేజ ఆటో టెక్ సర్వీస్ సెంటర్‌లో కమర్షియల్ వాహనాలకు నాణ్యమైన సర్వీసింగ్, మెయింటెనెన్స్ సేవలు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సలహాదారుడు చిలుకూరు బాలు, మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి,అశోక్ లేలాండ్ కంపెనీ మేనేజర్లు,సర్వీస్ సెంటర్ సిబ్బంది,యాజమాన్య ప్రతినిధులు శేఖర్ రెడ్డి సందీప్ రెడ్డి,తేజ,సతీష్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతిని ప్రతిబింబించేవే పండుగలు

**అన్వేషణనేత్రం మిర్యాలగూడ :**

యాదవ సంఘం ఆధ్వర్యంలో మిర్యాలగూడ యాదవ సంఘం భవనం నందు శ్రీకృష్ణ జన్మాష్టమి పంచమా వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జూబ్లీహిల్స్ శాసనసభ్యులు నవీన్ యాదవ్, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ లు మాట్లాడుతూ పండుగలు సాంప్రదాయానికి ప్రతీక అని శ్రీకృష్ణ జన్మాష్టమి యొక్క ఘనత భవిష్యత్ తరాలకు తెలియజేయవలసిన బాధ్యత నేటి తరం మీద ఉన్నదని, ఉట్లు కొట్టే కార్యక్రమంలో కుండ చీకటికి ప్రతీక అయితే అందులో వేసే నెయ్యి, వెన్న, పాలు, పెరుగు వెలుగుకు జ్ఞానానికి ప్రతీక అని దిగంతాల చీకటి నుండి యుగాంతల వెలుగులోకి తీసుకురావడమే ఉట్లు కొట్టే సాంప్రదాయమని అన్నారు.స్థానిక శాసనసభ్యులు భక్తుల లక్ష్మారెడ్డి శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు మాట్లాడుతూ యాదవులు శ్రీకృష్ణుని యొక్క వారసులుగా ధర్మ పరిరక్షణకు దుష్ట శిక్షణకు కట్టుబడి ఉంటారని అన్నారు.కార్యక్రమంలో నిర్వాహకులు గుడిపాటి కోటయ్య యాదవ్, కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్ పగిడి రామలింగయ్య కట్టబోయిన రామలింగయ్య, యాదవ్ కౌన్సిలర్లు మలగం రమేష్ గంగుల బిక్షం పుట్టపాక శ్రీనివాస్ పొదిల



నిక్షిత్ పట్టణ ప్రధాన కార్యదర్శి పిన్ని బోయిన శ్రీనివాస్ యాదవ్, సర్నాల వెంకయ్య యాదవ్, గాలం వెంకన్న చిమట మదార్ , పొదిల వెంకన్న, వార్త లక్ష్మణ్ నడ్డి శివకృష్ణ, జొన్నలగడ్డ సాయి, రమాదేవి వెంకట్, మహేష్ యాదవ్, జడ రాములు, చిర్ర మల్లయ్య డొంకల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, గుడిపాటి లలిత, నాగేంద్ర, మంగ, వివేక్ , తదితరులు పాల్గొన్నారు.



# నర్స్ శిరీష హత్య నిందితుడిని కఠినంగా శిక్షించాలి: గవర్నర్‌కు బీజేపీ మహిళా మోర్చా వినతి

హైదరాబాద్ శివారు తుక్కుగూడలోని ప్రైవేట్ ఆసుపత్రిలో స్టాఫ్ నర్స్‌గా పనిచేస్తున్న ఆదివాసీ గిరిజన యువతి వూకే శిరీష దారుణ హత్య, అత్యాచార ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ మహిళా మోర్చా డిమాండ్ చేసింది. ఈ మేరకు మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ ఎం. శిల్పారెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం శుక్రవారం రాజ్ భవన్‌లో తెలంగాణ గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లాను కలిసి వినతిపత్రం సమర్పించింది. నిరుపేద కుటుంబానికి చెందిన బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం నుంచి తక్షణమే రూ. 1 కోటి ఎక్స్‌గ్రేషియాతో పాటు మృతురాలి తల్లికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని గవర్నర్‌ను కోరారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం చౌటిగూడెంకు చెందిన 21 ఏళ్ల వూకే శిరీష తుక్కుగూడలోని ప్రైమ్ కేర్ హాస్పిటల్‌లో నర్స్‌గా సేవలందిస్తూ తన కుటుంబానికి ఆధారంగా ఉంటోందని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఆగస్టు 28న స్థానిక మెకానిక్ షాపులో పనిచేసే మహ్మద్ సనావుల్లా ఖాన్ ఆమెపై విచక్షణారహితంగా దాడి చేసి, గొంతు నులిమి అత్యంత కిరాతకంగా హత్య చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం మృతదేహంపై లైంగిక దాడికి పాల్పడి, ఆనవాళ్లు లేకుండా దహనం చేసేందుకు ప్రయత్నించడం దారుణమని వివరించారు. రెక్కాడితే గానీ డొక్కాడని ఈ నిరుపేద గిరిజన కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాల్సిన బాధ్యత ఉందని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా డాక్టర్ శిల్పారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళలు, యువతులపై అకృత్యాలు, నేరాల సంఖ్య ఆందోళనకరంగా పెరుగుతోందని ఆరోపించారు. శిరీష హత్య కేసుతో పాటు మహిళలపై జరుగుతున్న నేరాలన్నింటినీ త్వరితగతిన విచారించి బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో షీ-టీమ్స్ సంఖ్యను భారీగా పెంచాలని సూచించారు. విద్యా, ఉద్యోగాల నిమిత్తం నగరాలు, పట్టణాల్లో ఉండే యువతుల రక్షణను దృష్టిలో ఉంచుకుని వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్స్, పీజీ వసతి గృహాల వద్ద కట్టుదిట్టమైన భద్రత కల్పించేలా యాజమాన్యాలపై నియంత్రణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకువచ్చేలా ఆదేశాలు జారీ చేయాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు.

# సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన: రేపు నకిరేకల్‌లో విద్యాసంస్థలకు సెలవు

ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నల్గొండ జిల్లా పర్యటన నేపథ్యంలో నకిరేకల్ పరిధిలోని విద్యాసంస్థలకు అధికారులు శనివారం (సెప్టెంబర్ 5) సెలవు ప్రకటించారు. సీఎం అధికారిక పర్యటన సందర్భంగా భారీ కాన్వాయ్ కదలికలు, వీఐపీల రాకపోకలతో నకిరేకల్ పరిసర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో విద్యార్థులు, స్కూల్ బస్సులు మార్గమధ్యంలో ట్రాఫిక్ ఇబ్బందుల్లో చిక్కుకోకుండా ముందుజాగ్రత్త చర్యగా నకిరేకల్ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు ఇస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) నిర్ణయం తీసుకున్నారు.విద్యాశాఖ ఆదేశాల మేరకు ఆయా పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులకు సెలవు విషయమై అధికారికంగా సమాచారం అందించాయి. సాధారణంగా వీఐపీల పర్యటనల వేళ ప్రధాన రహదారులపై కఠిన ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని, అందువల్ల విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదనే ఉద్దేశంతోనే ఈ చర్యలు చేపట్టినట్లు విద్యాశాఖ వర్గాలు స్పష్టం చేశాయి. సీఎం రాకను పురస్కరించుకుని నకిరేకల్ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడంతో పాటు సాధారణ వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాల్లో ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టింది.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు వేడుకలు

**అన్వేషణనేత్రం వేములపల్లి :**

వేములపల్లి మండల పరిధిలోని పలు గ్రామాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.కృష్ణాష్టమి సందర్భంగా పలుచోట్ల ఉట్టి కొట్టే కార్యక్రమాలను నిర్వహించారు. యువకులు ఉత్సాహంగా పాల్గొని ఉట్టి కొట్టేందుకు పోటీపడ్డారు. కార్యక్రమాలను తిలకించేందుకు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.చిన్నారులను తల్లిదండ్రులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలంకరించి వేడుకల్లో పాల్గొనడంతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.పలు గ్రామాల్లో చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, భక్తి గీతాలు నిర్వహించారు.శ్రీకృష్ణుడి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆలయాలను ప్రత్యేకంగా అలంకరించగా,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.








లోకకళ్యాణం కోసం అవతరించిన శ్రీకృష్ణ పరమాత్ముని జన్మదినం అందరికీ పర్వదినం..ధర్మాన్ని కాపాడి, సత్యమార్గాన్ని చూపిన ఆ శ్రీకృష్ణ భగవానుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు, శాంతి, ఐశ్వర్యం నిండాలని ఆకాంక్షిస్తూ..మీకు మీ కుటుంబ సభ్యులకు అందరికీ శ్రీ కృష్ణ జన్మాష్టమి పర్వదిన శుభాకాంక్షలు

మీ

శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

# 1000 రోజుల పాలనలో సంక్షేమం--అభివృద్ధికి పెద్దపీట..

## కేటీఆర్ ఎన్ని యాత్రలు చేసినా ప్రజలు నమ్మరు

### ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

అన్వేషనేత్రం హైదరాబాద్ : ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం 1000 రోజుల పాలనను విజయవంతంగా పూర్తి చేసిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య అన్నారు. హైదరాబాద్‌లోని అసెంబ్లీ మీడియా పాయింట్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇస్తూ తెలంగాణను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళు తున్నామని తెలిపారు. ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూనే ప్రజల అవసరాలకు అనుగుణంగా అనేక వినూత్న కార్యక్రమాలను చేపడుతున్నామని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోందని అన్నారు.తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుండటాన్ని సహించలేక కల్వకుంట్ల కుటుంబం, బీజేపీ నాయకులు ప్రభుత్వంపై అనవసర విమర్శలు చేస్తూ కాళ్లలో కట్టెలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని బీర్ల అయిలయ్య విమర్శించారు. అధికారం కోల్పోయిన అసహనంతో ఉన్న కల్వకుంట్ల కుటుంబం ప్రజలను తప్పుదోవ పట్టించడమే ధ్యేయంగా రాజకీయాలు చేస్తోందని అన్నారు. మార్చి నుంచి పాదయాత్ర చేస్తానని కేటీఆర్ నల్గొండలో ప్రకటించారని, కేటీఆర్ పాదయాత్ర చేసి ఆరోగ్యం కాపాడుకోవాలనుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే ఆయన పాదయాత్ర ఎందుకు చేస్తున్నారో ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. బీఆర్ఎస్‌లో హరీష్ రావు ప్రభావం పెరుగుతుండటంతో కేటీఆర్‌లో ఆందోళన మొదలైందని, పార్టీలో హరీష్ రావు పెత్తనం పెరిగిపోతుండటంతో తన రాజకీయ భవిష్యత్తుపై కేటీఆర్ భయపడుతున్నారని బీర్ల అయిలయ్య గారు అన్నారు. తనను పార్టీ నుంచి హరీష్ రావు బయటకు పంపారని, భవిష్యత్‌లో కేటీఆర్‌ను కూడా బయటకు పంపి పార్టీని తన చేతుల్లోకి తీసుకుంటాడని కవిత ఇటీవల చేసిన వ్యాఖ్యలను ఆయన ప్రస్తావించారు. బావ వెన్నుపోటు పొడుస్తాడన్న భయంతోనే కేటీఆర్ పాదయాత్రకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారని విమర్శించారు. పాదయాత్ర చేస్తే పార్టీలో తన ఇమేజ్ పెరిగి తనను నాయకుడిగా గుర్తిస్తారని కేటీఆర్ భావిస్తున్నారని అన్నారు. కేటీఆర్ పాదయాత్ర చేసినా, మోకాళ్ల యాత్ర చేసినా, చివరకు పొర్లు దండాల యాత్ర చేసినా ఫలితం మాత్రం శూన్యమేనని ఎద్దేవా చేశారు. సరుకు లేని నాయకులు ఎన్ని యాత్రలు చేసినా ప్రజల్లో ఆదరణ లభించదని అన్నారు.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో పార్టీ ఖాతాలో భారీగా నిధులు ఉన్నాయని, ఆ డబ్బుతో భాజా భజంత్రీలు పెట్టుకుని, పెయిడ్ పింక్ ఆర్టిస్టులతో పాదయాత్రలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించుకోవచ్చని, కానీ ప్రజలను మాత్రం నమ్మించలేరని బీర్ల అయిలయ్య గారు అన్నారు. కేసీఆర్ బస్సు యాత్ర చేస్తారని కేటీఆర్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని,




ముందుగా మీ అయ్య కేసీఆర్‌ను అసెంబ్లీ సమావేశాలకు రమ్మని చెప్పాలని సూచించారు. ప్రతిపక్ష నేతగా జీతం తీసుకుంటూ ఫామ్‌హౌస్‌లో ఉంటున్న కేసీఆర్ అసెంబ్లీకి రావడానికి కూడా ఆసక్తి చూపడం లేదని, అసెంబ్లీకి రావడానికి చేతకాని కేసీఆర్ బస్సు యాత్ర చేస్తానంటే ప్రజలు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు.రైతుల గురించి కేటీఆర్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని బీర్ల అయిలయ్య అన్నారు.రైతు అంటే కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటే రైతు అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 25 లక్షల మంది రైతు కుటుంబాలకు రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిందని, రైతు భరోసా కింద రూ.36 వేల కోట్లకుపైగా పెట్టుబడి సాయం అందించామని తెలిపారు. సన్నవడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందించామని, వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు అందిస్తూ ఇప్పటి వరకు రూ.30 వేల కోట్లు ఖర్చు చేశామని అన్నారు. 32 నెలల లెక్కల ప్రకారం వ్యవసాయం, రైతు సంక్షేమానికి దాదాపు రూ.1.68 లక్షల కోట్లు ఖర్చు చేశామని, రైతుల సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఈ గణాంకాలతోనే స్పష్టమవుతుందని అన్నారు.వరి సాగు, ఉత్పత్తిలో తెలంగాణ పంజాబ్‌ను అధిగమించి దేశంలో నంబర్--1గా నిలిచిందని బీర్ల అయిలయ్య గారు తెలిపారు. గత యాసంగి సీజన్‌లో 8,575 కొనుగోలు కేంద్రాల ద్వారా 81.12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 13.37 లక్షల మంది రైతులకు రూ.18,929 కోట్లు చెల్లించామని చెప్పారు. గత రెండు సీజన్లలో 1.47 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు రూ.35,077 కోట్లు చెల్లించామని తెలిపారు. రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇన్ని కార్యక్రమాలు చేపడుతుంటే తామే అన్నీ చేశామని కేటీఆర్ చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాస్త్రవేత్తలు ముందుగానే స్పష్టం చేశారని బీర్ల అయిలయ్య గారు అన్నారు. వర్షపాతం తక్కువగా ఉండటంతో ఈసారి ప్రాజెక్టులు ఆశించిన స్థాయిలో నిండలేదని, ప్రస్తుతం ప్రాజెక్టుల్లో ఉన్న నీటిని అత్యంత జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసిందని అన్నారు. అయితే కేటీఆర్ నీళ్లపై కూడా రాజకీయాలు మొదలు పెట్టారని, సాగర్ ఎడమకాల్వకు నీళ్లు విడుదల చేయాలని రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.నీటి లభ్యత, ప్రాజెక్టుల పరిస్థితి, భవిష్యత్ అవసరాలను అంచనా వేసి ఎప్పుడు, ఎలా నీటిని విడుదల చేయాలో ప్రభుత్వానికి పూర్తిగా తెలుసని బీర్ల అయిలయ్య గారు అన్నారు. ప్రస్తుతం ఆరుతడి పంటలు వేసుకోవాలని ప్రభుత్వం ఇప్పటికే రైతులకు సూచించిందని తెలిపారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించి తగిన వర్షాలు కురిసి ప్రాజెక్టులు నిండితే తప్పకుండా సాగునీటిని విడుదల చేస్తామని స్పష్టం చేశారు. రైతులు పంటలు వేసుకుని నీళ్లు లేక పంటలు ఎండిపోయి నష్టపోతే, ఆ పరిస్థితిని రాజకీయంగా ఉపయోగించుకోవాలన్నదే కేటీఆర్ ఆలోచనగా కనిపిస్తోందని విమర్శించారు. రైతుల సమస్యలపై చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వానికి సహకరించాలని, రైతులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూడకూడదని అన్నారు.రైతులు వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకొని అప్రమత్తంగా ఉండాలని, కేటీఆర్ చేస్తున్న తప్పుడు ప్రచారాలు, నీచ రాజకీయాలను తిప్పికొట్టాలని బీర్ల అయిలయ్య గారు పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతులు, పేదలు, మహిళలు, యువతతో పాటు అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగుతోందని, ప్రజల ఆశీస్సులతో తెలంగాణను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు.

## సీఎం సభకు ఏర్పాట్లు సిద్ధం

### ఎంపీ చామల,ఎమ్మెల్యే వేముల వీరేశం








అన్వేషనేత్రం నకిరేకల్ :

మినీ స్టేడియంలో ప్రజా వికాస సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీ చామల, ఎమ్మెల్యే వేముల వీరేశం పరిశీలించారు.గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నకిరేకల్ పట్టణానికి విచ్చేస్తున్న నేపథ్యంలో, నకిరేకల్ పట్టణంలోని మినీ స్టేడియంలో నిర్వహించనున్న ప్రజా వికాస సభ ఏర్పాట్లను నేడు భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వ విప్ మరియు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పరిశీలించారు. ఈ సందర్భంగా సభా ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించి, సీఎం పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను సమగ్రంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రేపు జరగనున్న ముఖ్యమంత్రి పర్యటన, ప్రజా వికాస సభను విజయవంతం చేయడానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని వారు సూచించారు.ఈ పరిశీలనలో జిల్లా అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఇంద్రసేనారెడ్డి చిత్రపటానికి ఘన నివాళులు

### ఎంపీ చామల కిరణ్,ఎమ్మెల్యే వేముల వీరేశం

అన్వేషనేత్రం తుంగతుర్తి :

భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తాత చామల ఇంద్రసేనారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి దశదిన కర్మకు హజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మన్మడు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డ్ ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## రామ్ మందిర్ లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

### భజన చేస్తూ ఊరేగింపు, ఉట్టి కొట్టే కార్యక్రమం లో పాల్గొన్న జగ్గారెడ్డి కుటుంబ సభ్యులు







అన్వేషనేత్రం సంగారెడ్డి :

సంగారెడ్డి పట్టణంలోని ఓల్డ్ బస్టాండ్ వద్ద గల రామ్ నగర్ రామ్ మందిర్‌లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్న ఈ వేడుకల్లో జగ్గారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకుని రామ్ మందిర్ పరిసర ప్రాంతాల్లో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక భజన కార్యక్రమం నిర్వహించారు. జగ్గారెడ్డి స్వయంగా భజన చేస్తూ భక్తులతో కలిసి ఊరేగింపులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రామ్ మందిర్ ఆవరణలోని శ్రీకృష్ణుడి ఆలయంలో విగ్రహాన్ని ఊయలలో ఉంచి నిర్వహించిన డోలారోహణం కార్యక్రమంలో జగ్గారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం రామ్ మందిర్ పురవీధుల్లో భజనలు, కోలాటాలతో 12 ఉట్టి కుండలతో ప్రత్యేక ఊరేగింపు నిర్వహించారు. భక్తుల సందడి నడుమ సాగిన ఈ ఊరేగింపు అనంతరం రామ్ మందిర్ కమాన్ వద్ద సంప్రదాయబద్ధంగా ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జగ్గారెడ్డి స్వయంగా ఉట్టి కొట్టి భక్తులను ఉత్సాహపరిచారు.ఈ వేడుకల్లో సంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, జగ్గారెడ్డి కుమార్తె జయారెడ్డి, కుమారుడు భరత్ సాయి రెడ్డి పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై శ్రీకృష్ణుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తి గీతాలు, భజనలు, ఉట్టి కొట్టే కార్యక్రమాలతో రామ్ మందిర్ పరిసర ప్రాంతాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి.

## డీపీఓ పొంతన లేని మాటలు..

### పత్రికల్లో వస్తే స్పందించాలా?

### అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు

అన్వేషనేత్రం సంగారెడ్డి :

ప్రజా సమస్యలపై పత్రికల్లో కథనాలు వచ్చినప్పుడు జిల్లా స్థాయి అధికారులు స్పందించి వాస్తవ పరిస్థితులను ప్రజలకు తెలియజేయాల్సి ఉండగా, జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) వ్యవహరిస్తున్న తీరు చర్చనీయాంశంగా మారింది. "పేపర్లో వస్తే స్పందించాలా? రోజుకు వంద వార్తలు వస్తాయి.. అలాగైతే ఉద్యోగం చేయలేను" అంటూ డీపీఓ చేసిన వ్యాఖ్యలు ప్రజలను, మీడియాను అవమానించేలా ఉన్నాయన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.కొండాపూర్ మండలానికి సంబంధించి రెండు నెలలుగా మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) లేకపోవడం పంచాయతీ వ్యవస్థ పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. మండల స్థాయిలో కీలకమైన అధికారి లేకపోవడంతో గ్రామపంచాయతీలకు సంబంధించిన సమస్యలు, ఫిర్యాదులు, అభివృద్ధి పనులు, అక్రమ నిర్మాణాలపై పర్యవేక్షణ ఎలా జరుగుతుందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఇదిలా ఉండగా, మల్కాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఒక ఇంటి నిర్మాణానికి సంబంధించి అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం జరిగిందన్న ఆరోపణలపై ఇటీవల పలు వార్తా కథనాలు వెలువడ్డాయి. ఈ వ్యవహారంపై జిల్లా పంచాయతీ అధికారిని వివరణ కోరగా, "ఇవన్నీ నాకు సంబంధం లేని విషయాలు.. కింది స్థాయి అధికారులు చూసుకోవాలి" అన్నట్టుగా సమాధానం ఇవ్వడం విమర్శలకు దారితీసింది.ప్రజా సమస్యలపై జిల్లా స్థాయి అధికారి కనీసం వివరాలు తెలుసుకుని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాల్సిన బాధ్యత ఉందని పలువురు పేర్కొంటున్నారు. ఒక సమస్యపై స్పష్టత కోరినప్పుడు బాధ్యతను కింది స్థాయి అధికారులపైకి నెట్టడం సరైన విధానం కాదని అంటున్నారు.

అధికారుల పరిధిలో ఉన్న అంశాలపై బాధ్యత ఎవరిది? అనే ప్రశ్న ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. మల్కాపూర్‌లో ఆరోపణలు ఎదుర్కొంటున్న నిర్మాణంపై అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించడంతో పాటు, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.జిల్లా స్థాయి అధికారి ప్రజల సమస్యలను చిన్నచూపు చూడకుండా, మీడియా ద్వారా వెలుగులోకి వచ్చే అంశాలను కూడా పరిశీలించి సంబంధిత అధికారులతో నివేదికలు తెప్పించుకోవాలని ప్రజలు కోరుతున్నారు. "రోజుకు వంద వార్తలు వస్తాయి" అనే ధోరణి కాకుండా.. ఒక్కో వార్త వెనుక ఉన్న ప్రజా సమస్యను గుర్తించి పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



## నవీన్‌యాదవ్‌కు నల్లగొండలో ఘన స్వాగతం



**నల్లగొండ, సెప్టెంబర్ 4 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

మిర్యాలగూడలో నిర్వహించనున్న శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలకు హాజరయ్యేందుకు వెళ్తున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్‌యాదవ్‌కు నల్లగొండలో యాదవ సంఘం నాయకులు ఘన స్వాగతం పలికారు. శుక్రవారం పానగల్లు బైపాస్ వద్ద అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోడంగి గోవర్ధన్ యాదవ్ ఆధ్వర్యంలో సంఘ నాయకులు ఎమ్మెల్యేను ఆత్మీయంగా కలిసి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. అనంతరం శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నవీన్‌యాదవ్ మాట్లాడుతూ యాదవుల కులదైవమైన శ్రీకృష్ణుడి జన్మదినం సందర్భంగా నల్లగొండ వాసులను కలుసుకోవడం స్వంత సోదరులను కలిసినంత ఆనందంగా ఉందన్నారు. సమాజ అభ్యున్నతికి యాదవులు ఐకమత్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోడంగి గోవర్ధన్ యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్,ఆల కుంట్ల నాగరాత్నం రాజు, కార్పొరేటర్లు గోగుల గణేష్ యాదవ్, గుండెబోయిన పుష్పలత వెంకటేశ్వర్లు యాదవ్, దాసరి సాయి యాదవ్,బొంత శివ యాదవ్, వజ్జ రమేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సతీష్ యాదవ్, మద్ది శ్రీనివాస్ యాదవ్, ఉత్సవ సమితి యాదవ సంఘం అధ్యక్షుడు పేర్ల మల్లేష్ యాదవ్, సతీష్ యాదవ్‌తో పాటు యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రజా పాలన లక్ష్యం






## నల్గొండ డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత

**నల్లగొండ, సెప్టెంబర్ 4 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజా పాలనలో నిరుపేదలకు లబ్ధి చేకూరుతోందని నల్గొండ డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి 1,000 రోజులు పూర్తయిన సందర్భంగా శుక్రవారం నల్గొండలోని శివాజీనగర్ నుంచి క్లాక్‌టవర్ వరకు సుమారు వెయ్యి మంది కాంగ్రెస్ కార్యకర్తలతో 'వికాస యాత్ర' నిర్వహించారు. ఈ సందర్భంగా కైలాష్ నేత మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు, పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, రూ.2 లక్షల రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీలేని రుణాలు వంటి పథకాలతో పేదలకు అండగా నిలుస్తోందని తెలిపారు. సాగు, తాగునీటి సమస్యల పరిష్కారానికి పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. 2029లోనూ రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రం అప్పులపాలైందని, ఆ పార్టీకి ప్రజా సమస్యలపై మాట్లాడే నైతిక హక్కు లేదని విమర్శించారు. అనంతరం క్లాక్‌టవర్ వద్ద కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి విజయోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బుల్లెట్ ట్రైన్ అలైన్మెంట్ సూర్యాపేట తీసుకొచ్చేందుకు కృషి.. మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్






**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ :04 ( అన్వేషనేత్రం):**

సూర్యాపేట ప్రజల చిరకాల వాంఛ అయిన జాతీయ రహదారి 65 సమాంతర బుల్లెట్ రైలు కారిడార్ రైల్వే మార్గం సుగమం చేసేలా కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, నితిన్ గడ్కరి, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ల సహకారంతో బుల్లెట్ ట్రైన్ అలైన్మెంట్ తీసుకొచ్చేలా సూర్యాపేట పట్టణ వాసిగా కృషి చేస్తానని మాజీ పార్లమెంటు సభ్యులు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం బుల్లెట్ ట్రైన్ కారిడార్ సాధన సమితి ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు సిఐటియు యూనియన్ మద్దతు తెలిపి 22 వ రోజు దీక్షలో కూర్చున్నారు. ఈ దీక్షలకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో నేను ఎంపీగా ఉన్న సమయం లో సూర్యాపేటకు రైల్వే సౌకర్యం కల్పించాలని కోరిన సంగతి గుర్తు చేశారు. 65 జాతీయ రహదారి సమాంతరంగా హైదరాబాద్, సూర్యాపేట, జగ్గయ్యపేట, అమరావతి, చెన్నై విశాఖ పట్టణాల మీదుగా సైంటిఫిక్ గా భూసేకరణ చేసి బుల్లెట్ ట్రైన్ సౌకర్యాన్ని కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హైదరాబాదులో భూముల రేట్లు పెంచడానికే ఆలైన్మెంట్ మార్చారని ఆరోపించారు. ఎంపీగా ఉన్న సమయంలో చిట్యాలకు డ్రై ఫోర్ట్ ను కూడా మంజూరు చేయించాను అని గుర్తు చేశారు. బిజెపి తరఫున సూర్యాపేటకు రైల్వే సౌకర్యాన్ని కల్పించేలా సాధించి తీరుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బుల్లెట్ ట్రైన్ కారిడార్ సాధన సమితి కన్వీనర్ జానకీ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ,బిజెపి జిల్లా నాయకులు చలమల్ల నరసింహ, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, బిజెపి పట్టణ అధ్యక్షుడు బూర మల్సూర్ గౌడ్, అఖిలపక్షాల నాయకులు సీనియర్ జర్నలిస్ట్ భూపతి రాములు, సట్టు నాగయ్య, గండూరి శంకర్, సిఐటియు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి 65 కి సమాంతరంగా బుల్లెట్ ట్రైన్ రైల్వే కారిడార్ ఏర్పాటు చేయాలి

### బుల్లెట్ రైలు దీక్షకు మద్దతు పలికిన ఉమ్మడి నల్గొండ జిల్లా క్రైస్తవ సంఘాల నాయకులు .. బిషప్ దుర్గం ప్రభాకర్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్: 04 ( అన్వేషనేత్రం):**

సూర్యాపేట పట్టణ కేంద్రం బతుకమ్మ చౌరస్తా డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ రహదారి 65కు సమాంతరంగా బుల్లెట్ ట్రైన్ మరియు రైల్వే కారిడార్ ఏర్పాటు చేయాలని, దాని సాధన కోసం జరుగుతున్న రిలే నిరాహార దీక్షకు మద్దతుగా ఉమ్మడి నల్గొండ జిల్లా క్రైస్తవ సంఘాల నాయకులు ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత బిషప్ దుర్గం ప్రభాకర్ పాల్గొని మాట్లాడుతూ భారతీయ రైల్వే శాఖ వారు మొట్టమొదటి గా భారతదేశంలో 1853 లో రైల్వే ప్రవేశపెట్టారనీ 1947 స్వతంత్రం వచ్చే నాటికి దేశంలో మొత్తం 42 రైల్వే సంస్థలుగా అభివృద్ధి చెంది పనిచేస్తున్నాయనీ. 1951లో ఈ సంస్థలన్నింటినీ కలుపుకొని భారత రైల్వే,శాఖ,ప్రపంచంలోని అతి పెద్ద రైల్వే సంస్థలలో ఒకటిగా ఆవిర్భవించిందనీ గుర్తు చేస్తూ భారత రైల్వే ముఖ్యంగా దూర ప్రయాణాలకు, నగరాలలో పట్టణపు పొలిమేరలవరకు, అవసరమైన రైళ్ళను నడుపుతోందనీ



పేర్కొన్నారు. అయితే ఇప్పటి వరకు సూర్యాపేట జిల్లా ప్రాంతవాసులు రైలు ప్రయాణం నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు సూర్యాపేట జిల్లా కు చుట్టూ వున్నా జిల్లాలు హైదరాబాద్,నల్గొండ, ఖమ్మం, మహబూబాబాద్, యాదాద్రి బోనగిరి, జనగాం, వరంగల్ పట్టనాలకు వెళ్లి ఇతర ప్రాంతాలకు ప్రయాణం చేయాల్సివస్తుందని అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంనకు రైల్వే మార్గం లేకపోవడం ఇక్కడి రాజకీయ నాయకుల వైఫల్యం అనీ అన్నారు. ఈ దీక్ష కు స్వచ్ఛందంగా పార్టీలకు అతీతంగా అన్నీ వర్గాల ప్రజల యొక్క మద్దతూ రోజు రోజుకు పెరుగుతుందని, మరియు రైల్వే సాధన సమితి కొరకు జరుగుతున్న




పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేశారు. సూర్యాపేటకు మొదట చేసిన అలైన్మెంట్ రూట్ మ్యాప్ ప్రకారం బుల్లెట్ రైలు రావాల్సి ఉండగా కొండమల్లేపల్లి హాలియా సాగర్ మీదుగా మార్చడం అన్యాయం అనీ, దానిని రద్దు చేసి మొదట ప్రకటించిన విధంగా బుల్లెట్ ట్రైన్ ను హైదరాబాద్ చోటుప్పల్, చిట్యాల, నార్కట్ పల్లి, నకిరేకల్ సూర్యాపేటజిల్లా కోదాడ మీదుగా విజయవాడ చెన్నైకి నడపాలని వారు డిమాండ్ చేశారు.దీని ద్వారా ఈ సూర్యాపేట జిల్లా ప్రాంతానికి చెందిన ప్రజలకు విద్యా, వైద్య పరంగా, వ్యాపార వాణిజ్య పరంగా సూర్యాపేట జిల్లా చుట్టుప్రక్కల ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెందుతాయానీ అన్నాను.ఈ కార్యక్రమంలో సి. హెచ్. శ్యామ్ ప్రసాద్,ముల్లంగి జాకబ్ రాజు, జలగం జేమ్స్, చింత మనిషే, పి. మార్క్, కొండేటి లాజర్, యం. రూబెన్, పంది మార్క్, కొమ్ము హోసన్నా, మామిడి క్రిస్టోఫర్, పిట్టల సామెలు, రెంటాల విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బిసి మంత్రిని బర్తరఫ్ చేయడం దుర్మార్గమైన చర్య

### ఇతర వర్గాలకో న్యాయం బీసీలకో న్యాయమా..?

### కొండ సురేఖ బర్తరప్ ను ఉపసంహరించుకోకపోతే బడుగు బలహీన వర్గాల ఆగ్రహానికి గురికాక తప్పదు

### బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ డిమాండ్

**అన్వేషనేత్రం నల్లగొండ :**

బీసీ మహిళా మంత్రి కొండ సురేఖను భర్తరఫ్ చేయడం చాలా దుర్మార్గమైన చర్య అని బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ అన్నారు.శుక్రవారం జిల్లా



కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కట్టెకోలు దీపెందర్ మాట్లాడుతూ కొండా సురేఖను మంత్రి పదవి నుండీ అవమానకరంగా మెడలుపట్టి గెంటెయ్యడమంటే కాంగ్రెస్ పార్టీ నుండి యావత్తు బీసీలను బహిష్కరణకు గురిచెయ్యడమేనన్నారు.రాష్ట్రంలో ఇతర వర్గాల నాయకులకు ఒక న్యాయం బీసీలకో న్యాయమా అని ప్రశ్నించారు. తన కూతురు ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా మాట్లాడితే తన కూతురు వివరణ తీసుకొని పార్టీ పరంగా క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి కానీ సురేఖను రాజ్యాంగబద్ధమైన మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయడమేంటనీ ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరాలోచన చేసుకొని బీసీ మంత్రిపై చేసిన బర్తరఫ్ ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బీసీల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న కాంగ్రెస్ అధిష్టానం కూడా బీసీలను గౌరవించే సాంప్రదాయాలను కొనసాగించాలని లేనిపక్షంలో భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని దీపెందర్ హెచ్చరించారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో నల్గొండ నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, నల్గొండ పట్టణ కార్యదర్శి ముక్కామల శ్రీనివాస్, నాయకులు జక్కలి సాయిరాం, కొడదల శంకర్, విగ్నేష్, రాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ క్రాఫ్ సర్వేయర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

### అసిస్టెంట్ ఏఈవోలుగా గుర్తించాలి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్:04 ( అన్వేషనేత్రం ): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ విస్తరణ అధికారులకు సహాయకులుగా రైతులకు అవగాహన కల్పిస్తున్న తాత్కాలిక పద్ధతిన నియమించిన డిజిటల్ క్రాప్ సర్వేయర్లను అసిస్టెంట్ వ్యవసాయ విస్తరణ అధికారులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని సూర్యాపేట మండలం రామన్న గూడెం డిజిటల్ క్రాప్ సర్వేయర్ ఆరాల రమేష్ కోరారు. శుక్రవారం ఆయన రైతులకు వ్యవసాయ సేద్యంపై అవగాహన కల్పించి మాట్లాడారు. పంట సర్వే సమయంలో సబ్ సర్వేకు 7 రూపాయలు ఇస్తున్నారని అన్నారు. డిజిటల్ క్రాప్ సర్వేయర్లకు నెలవారి వేతనం డిసిఎస్ కార్డ్స్ ఉద్యోగ భద్రత, హెల్త్ ఇన్సూరెన్స్ ప్రమాద బీమా కల్పించాలని తెలిపారు.



## అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు

### ఎమ్మెల్యే వేముల వీరేశం,ఎంపీ చామల కిరణ్ కుమార్

**అన్వేషనేత్రం, నకిరేకల్ :**

కట్టంగూర్ లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఎంపీ చామల కిరణ్



కుమార్ రెడ్డి.కట్టంగూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మండలానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం భువనగిరి ఎంపీ శ్రీ చామల కిరణ్ కుమార్






రెడ్డి తో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, పేద కుటుంబాల అభివృద్ధే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా సన్నబియ్యం పొందే వెసులుబాటు కల్పించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, తహసీల్దార్, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



అన్వేషణనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట



# పాక్ క్రికెట్‌ను కుదిపేస్తున్న వివాదాలు


ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్న పాకిస్థాన్ క్రికెట్ జట్టులో చోటుచేసుకున్న ఊహించని మార్పుల సంచలనం చల్లారకముందే పీసీబీకి మరో పెద్ద షాక్ తగిలింది. పాకిస్థాన్ క్రికెట్ సెలక్షన్ కమిటీలో సభ్యుడిగా ఉన్న ఆ జట్టు మాజీ కెప్టెన్ మిస్బా ఉల్ హక్ .. తన పదవికి రాజీనామా చేశాడు. లార్డ్స్ మైదానంలో ఇంగ్లాండ్ చేతిలో 194 పరుగుల తేడాతో ఘోర పరాజయం పాలైన తర్వాత పీసీబీ తీసుకున్న నిర్ణయాలు క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. ఈ క్రమంలోనే మిస్బా బోర్డుకు తన నిర్ణయాన్ని వెల్లడించాడు. మూడో టెస్టుకు ముందు మహమ్మద్ రిజ్వాన్, ఇమామ్ ఉల్ హక్, సల్మాన్ అఘా వంటి ఏడుగురు ప్రధాన ఆటగాళ్లను జట్టు నుంచి తప్పించడం, అలాగే ప్రధాన కోచ్ సర్ఫరాజ్ అహ్మద్‌ను తొలగించడం వంటి నిర్ణయాల్లో మిస్బాను బోర్డు సంప్రదించలేదని తెలుస్తోంది. జాతీయ ఎంపిక కమిటీలో కీలక సభ్యుడిగా ఉన్నప్పటికీ, తన అభిప్రాయం తీసుకోకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడంపై అతడు తీవ్ర అసంతృప్తి చెందాడు. ఈ క్రమంలోనే సెలెక్టర్ పదవితో పాటు లాహోర్‌లోని నేషనల్ క్రికెట్ అకాడమీ బ్యాటింగ్ కన్సల్టెంట్ బాధ్యతల నుంచి కూడా తప్పుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఇంగ్లాండ్‌తో సిరీస్ 0-2తో చేజారడం, మూడో టెస్టులో ఘోర పరాభవం నుంచి తప్పించుకునేందుకు పీసీబీ ఏకంగా ఐదుగురు సరికొత్త అన్ క్యాప్డ్ ఆటగాళ్లను జట్టులోకి తీసుకుంది. అరాఫత్ మిన్హాస్, మహమ్మద్ ఇమ్రాన్ జూనియర్, సాద్ బైగ్, మహమ్మద్ ఇమ్రాన్ రంధావా, రాజావుల్లా వంటి యువ ఆటగాళ్లను జట్టులో చేర్చింది. పరిమిత ఓవర్ల జట్టు కోచ్‌గా ఉన్న మైక్ హెస్సన్‌ను టెస్ట్ జట్టుకు కూడా హెడ్ కోచ్‌గా నియమించింది. అయితే గత 20 టెస్టుల్లో 15 ఓటములతో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉన్న పాకిస్థాన్ జట్టులో ఈ మార్పులు ఎలాంటి ఫలితాన్ని ఇస్తాయో వేచి చూడాలి. పాకిస్థాన్ క్రికెట్ బోర్డులో మిస్బా ఉల్ హక్ చాలా ఏళ్లుగా భాగంగా ఉన్నాడు. 2019లో అతడు ఒకే సమయంలో హెడ్ కోచ్, చీఫ్ సెలెక్టర్‌గా వ్యవహరించాడు. ఆ తర్వాత 2020లో చీఫ్ సెలెక్టర్ పదవికి, 2021లో హెడ్ కోచ్ బాధ్యతలకు స్వస్తి చెప్పాడు. తిరిగి 2023లో సలహాదారుగా, 2024 మార్చిలో నాలుగో సభ్యుడిగా సెలక్షన్ కమిటీలో చేరాడు. ఇటీవల ముల్తాన్‌లో జరిగిన జాతీయ ఛాంపియన్స్ కప్‌లో పాకిస్థాన్ గోల్డ్ జట్టుకు కోచ్‌గా వ్యవహరించి విజేతగా నిలిపారు. కానీ ప్రస్తుత సంక్షోభ పరిణామాల నేపథ్యంలో మిస్బా.. పీసీబీకి పూర్తిగా దూరమయ్యాడు.

# టాస్ వేయడానికే రోజంతా పడుతుంది

### పాక్‌ను ట్రోల్ చేసిన పీటర్సన్!


ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో వరుసగా 2 మ్యాచ్‌లు ఓడిపోయిన పాకిస్థాన్ జట్టు తీవ్ర ఒత్తిడిలో కూరుకుపోయింది. మూడో టెస్టుకు ముందే మహమ్మద్ రిజ్వాన్, ఇమామ్ ఉల్ హక్, సల్మాన్ అఘాలతో సహా ఏడుగురు ఆటగాళ్లను స్వదేశానికి పంపివేస్తూ పీసీబీ తీసుకున్న నిర్ణయం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. సీనియర్లను ఇంటికి పంపి వారి స్థానంలో ఐదుగురు అరంగేట్రం చేయని కొత్త ఆటగాళ్లను ఎంపిక చేయడంపై సోషల్ మీడియాలో నెటిజన్లు, మాజీ క్రికెటర్లు పెద్ద ఎత్తున వ్యంగ్యాస్త్రాలు విసురుతున్నారు. ఈ పరిణామాలపై ఇంగ్లాండ్ మాజీ సారథి కెవిన్ పీటర్సన్ తనదైన శైలిలో స్పందించాడు. పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ అజామ్‌పై హాస్యభరితమైన కామెంట్లు చేశారు. "ప్రతి మ్యాచ్‌కి ముందు జరిగే విలేకరుల సమావేశంలో జట్లలో జరిగిన మార్పుల గురించి వ్యాఖ్యాతలు కెప్టెన్లను అడుగుతారు. ఇప్పుడు నా ఫ్రెండ్ బాబర్‌కు అది చాలా సుదీర్ఘమైన సమావేశం కానుంది. ఈ లెక్కన టాస్ వేసే ఘట్టం మ్యాచ్‌కి ఒక రోజు ముందే ప్రారంభించాలేమో" అంటూ సామాజిక మాధ్యమాల వేదికగా ఎద్దేవా చేశారు. మరోవైపు పాకిస్థాన్ మాజీ కెప్టెన్, వ్యాఖ్యాత రమీజ్ రాజా కూడా తన సొంత క్రికెట్ బోర్డుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డాడు. "క్రికెట్ చరిత్రలో సిరీస్ మధ్యలో ఒక జట్టు ఇలా ఏడుగురు ఆటగాళ్లను, కోచ్‌లను మార్చడం నేను ఎప్పుడూ చూడలేదు. పాకిస్థాన్ నిజంగా ఒక కొత్త ప్రపంచ రికార్డు సృష్టించింది. ఇది ఫుట్‌బాల్ మ్యాచ్‌లా ఉంది.. సీజన్ మధ్యలోనే మేనేజర్‌ను తీసేసినట్లు చేస్తున్నారు. మరో పది రోజులు ఆగి సిరీస్ ముగిసాక ఈ నిర్ణయం తీసుకుంటే బాగుండేది" అని రమీజ్ రజా పేర్కొన్నాడు. ఇంగ్లాండ్‌తో మూడో టెస్టుకు ముందు పాక్ జట్టులో మహమ్మద్ ఇమ్రాన్ జూనియర్, సాద్ బైగ్, రాజావుల్లా, అరాఫత్ మిన్హాస్, ఇమ్రాన్ రంధావా వంటి ఐదుగురు అన్ క్యాప్డ్ ఆటగాళ్లను ఎంపిక చేశారు. వీరికి తోడు హెడ్ కోచ్ సర్ఫరాజ్ అహ్మద్, బౌలింగ్ కోచ్ ఉమర్ గుల్‌లను తొలగించి వారి స్థానంలో మైక్ హెస్సన్, యాష్లే నాఫ్కేలను నియమించారు. ఎన్నో వివాదాలు, ట్రోల్స్ మధ్య సెప్టెంబర్ 9న బర్మింగ్‌హామ్ వేదికగా జరగనున్న ఆఖరి టెస్టులో బాబర్ సేన ఎలాంటి ప్రదర్శన చేస్తుందో చూడాలి.

# ప్రపంచకప్ కోసం రోహిత్ అనుభవం జట్టుకు ఎంతో అవసరం



భారత క్రికెట్ జట్టులో సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల ప్రాముఖ్యతను దక్షిణాఫ్రికా మాజీ క్రికెట్ దిగ్గజం జాంటీ రోడ్స్ నొక్కిచెప్పాడు. 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని జట్టును సిద్ధం చేస్తున్న తరుణంలో రోహిత్ శర్మ అపారమైన అనుభవం టీమిండియాకు ఒక భారీ ఆస్తి అని అభిప్రాయపడ్డాడు. అదే సమయంలో విరాట్ కోహ్లీలోని గెలుపు తపన, దూకుడును ఒకప్పటి ఆస్ట్రేలియా జట్టుతో పోల్చి ప్రశంసలు కురిపించాడు. జియోస్టార్‌తో మాట్లాడుతూ జాంటీ రోడ్స్ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. "2027 ప్రపంచకప్ కోసం భారత జట్టు ప్రణాళికలు రచిస్తున్నప్పుడు, రోహిత్ శర్మ లాంటి అనుభవజ్ఞుడైన ఆటగాడు జట్టులో ఉండటం అమూల్యమైనది. మనం తరచుగా ఆటగాళ్ల ప్రతిభ, వారి ప్రదర్శనల గురించే చర్చిస్తాం. కానీ, ప్రపంచకప్ లాంటి అత్యంత ఒత్తిడితో కూడిన టోర్నీల్లో మానసిక బలం అనేది చాలా కీలకం. ఈ విషయాన్ని సెలక్షన్‌లో అంతగా పట్టించుకోం" అని రోడ్స్ పేర్కొన్నాడు. తాను నాలుగు ప్రపంచకప్‌లు ఆడినా రెండు సెమీఫైనల్స్ దాటలేకపోయానని, ఆ టోర్నీల్లో ఒత్తిడి ఏ స్థాయిలో ఉంటుందో తనకు బాగా తెలుసని గుర్తుచేశాడు. ఇలాంటి పరిస్థితుల్లో రోహిత్ లాంటి ఆటగాడి అనుభవం జట్టుకు ఎంతో మేలు చేస్తుందని వివరించాడు. ఇప్పటివరకు 288 వన్డేల్లో 34 సెంచరీలు, 62 అర్ధ సెంచరీలతో దాదాపు 12 వేల పరుగులు చేసిన రోహిత్, 2019 ప్రపంచకప్‌లో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. రోహిత్ గురించి మాట్లాడుతూనే, జాంటీ రోడ్స్ విరాట్ కోహ్లీపై కూడా ప్రశంసల వర్షం కురిపించాడు. కోహ్లీలోని గెలుపు కసిని, దూకుడును ఒకప్పటి ఆస్ట్రేలియా జట్టుతో పోల్చాడు. "ఒకప్పుడు ప్రపంచకప్‌లను ఆస్ట్రేలియా ఎలా శాసించిందో మనం చూశాం. గెలవాలనే వారి తపన, దూకుడు అమోఘం. సరిగ్గా అలాంటి గెలుపు ఆకలి విరాట్ కోహ్లీలో కనిపిస్తుంది. జట్టును గెలిపించాలనే సంకల్పం అతనిలో బలంగా ఉంటుంది" అని రోడ్స్ అన్నాడు. ప్రపంచంలోనే బెస్ట్ ఛేజర్‌గా, టీమిండియాకు అల్టిమేట్ ఫినిషర్‌గా కోహ్లీ నిలిచాడని కొనియాడాడు. "ఛేజింగ్‌లో కోహ్లీ స్థిరంగా రాణించడం, జట్టును విజయతీరాలకు చేర్చాలనే అతని పట్టుదలను తెలియజేస్తుంది. అతను పోటీని, పోరాటాన్ని ఇష్టపడతాడు. కెప్టెన్‌గా ఉన్నా లేకపోయినా, భారత్ గెలవాలనే అతని డ్రైవ్ మాత్రం మారదు" అని జాంటీ రోడ్స్ స్పష్టం చేశాడు.

అన్వేషణనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక







# రజనీ అభిమానులకు పండగ

### అక్టోబర్ 15న జైలర్-2 విడుదల

సూర్ స్టార్ రజనీకాంత్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా చిత్రం 'జైలర్ 2'. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా 'జైలర్' సాధించిన ఘన విజయం తర్వాత సీక్వెల్‌పై అంచనాలు మరింత పెరిగాయి. అయితే గత కొద్ది రోజులుగా సినిమా విడుదలపై సోషల్ మీడియాలో పలు రకాల వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. 'జైలర్ 2'కు సంబంధించి ఇటీవల చిత్రబృందం నుంచి పెద్దగా ప్రమోషనల్ అప్‌డేట్స్ రావడం లేదు. దీంతో సినిమా అనుకున్న తేదీకి విడుదల కాకపోవచ్చనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగింది. రిలీజ్ డేట్ మారే అవకాశం ఉందంటూ అభిమానుల్లో కూడా కొంత గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో మేకర్స్ తాజాగా కీలక అప్‌డేట్ ఇచ్చి ఈ ప్రచారానికి చెక్ పెట్టారు. ముందుగా ప్రకటించిన తేదీ ప్రకారమే సినిమా ప్రేక్షకుల ముందుకు రానుందని స్పష్టం చేశారు. 2026 అక్టోబర్ 15న 'జైలర్ 2' ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుందని చిత్రబృందం మరోసారి స్పష్టం చేసింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ కొత్త రిలీజ్ డేట్ పోస్టర్‌ను విడుదల చేశారు. దీంతో సినిమా వాయిదా పడుతుందనే వార్తలకు తెరపడినట్లైంది. రిలీజ్ డేట్‌పై క్లారిటీ రావడంతో రజినీకాంత్ అభిమానుల్లో సందడి మొదలైంది. దసరా సీజన్‌కు దగ్గరగా ఈ సినిమా థియేటర్లలోకి వస్తుండటంతో బాక్సాఫీస్ వద్ద భారీ ఓపెనింగ్‌పై ట్రేడ్ వర్గాల్లోనూ అంచనా మొదలైంది. ఇప్పటికే 'జైలర్ 2' నుంచి విడుదలైన 'అలా బొలేలో' పాటకు మంచి స్పందన వచ్చింది. రజినీకాంత్ మాస్ ఇమేజ్‌కు తగ్గట్టుగా పాటను రూపొందించడంతో అభిమానుల్లో ఉత్సాహం పెరిగింది. ఇక రిలీజ్ డేట్‌ను అధికారికంగా మరోసారి ప్రకటించిన నేపథ్యంలో ఇకపై ప్రమోషన్లను వేగవంతం చేసేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే మరిన్ని పాటలు, టీజర్, ట్రైలర్ వంటి అప్‌డేట్స్‌తో సినిమాపై హైప్‌ను మరింత పెంచే అవకాశం ఉంది. 'జైలర్ 2'లో రజినీకాంత్‌తో పాటు భారీ తారాగణం భాగమవుతోంది. కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్‌కుమార్, మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్, విలక్షణ నటుడు ఎస్.జే. సూర్య, బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్, సీనియర్ నటి రమ్యకృష్ణ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ముఖ్యంగా ఇతర ఇండస్ట్రీలకు చెందిన ప్రముఖ స్టార్లు ఈ ప్రాజెక్టులో భాగం కావడంతో 'జైలర్ 2'పై పాన్ ఇండియా స్థాయిలో ఆసక్తి మరింత పెరిగింది.

# కృష్ణదేవరాయలుగా కిచ్చా సుదీప్

కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. ఆయన నటిస్తున్న తాజా చారిత్రాత్మక చిత్రం 'దేవరాయ'టైటిల్ పోస్టర్‌తో పాటు ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఈ చిత్రంలో సుదీప్ ప్రసిద్ధ చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల పాత్రలో కనిపించనున్నారు. 'కన్నడ రాజ్య రామ రమణ.. మూడు రాయరా గండ.. ఆంధ్ర భోజ.. శ్రీకృష్ణదేవరాయ' అనే పవర్‌ఫుల్ బిరుదులతో ఈ సినిమాను అనౌన్స్ చేశారు. ఈ చిత్రంలో సుదీప్ కిచ్చా 'దేవరాయ'గా వెండితెరపై అలరించనున్నారు. ఈ పాన్-ఇండియా మూవీని అత్యంత భారీ బ్జడెట్‌తో తెరకెక్కిస్తుండగా, సినిమాను 2027 డిసెంబర్‌లో థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. సుదీప్ పుట్టినరోజు కానుకగా విడుదలైన ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ఈ సినిమాను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నాడు.



Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434